ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 20, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం–2, నంబరు–10,

**FRIDAY, THE 20th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 2, NO.10,**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**శుక్రవారం, మార్చి 20, 2015.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం
(2) ప్రశ్నోత్తరాలు
(3) అర్జీ సమర్పణ
(4) సభా సమక్షంలో ఉంచే పత్రం
(5) కార్మిక సమస్యలపై లఘు చర్చ

---

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## శుక్రవారం, 20వ తేది, మార్చి, 2015

----

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**
**( మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

----

**(1)సభాకార్యక్రమం**

శ్రీ బి.చెంగల్‌రాయుడు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, సభలో మంత్రులులేరు, సామంతులు లేరు. ఒక్కసారి పరిశీలించండి. ఎవరూలేరు శమంతకమణిగారెందుకు వచ్చారు. అమ్మా.... మీరు కూడా అక్కడికి పోకూడదా?

శ్రీ పమిడి శమంతకమణి : (శాసనసభ నియోజక వర్గం) మొన్న కూడా మీరు లేరయ్యా. టీబ్రేక్ తరువాత చూడండి. అసలే ఉండరు మీరు.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : టీబ్రేక్‌కు అయినా కొంచెం అవసరం. ఇప్పుడు ఏ బ్రేకూలేదు కదా. ప్రశ్నోత్తరాలు చేపట్టినా సమాధానం ఇచ్చేదానికి ఏ మంత్రీలేరు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ఈరోజు కరువుగురించి, లేబర్ సమస్యల గురించి చర్చించాల్సి ఉంది. ముందు కరువుగురించి చర్చించి ఆ తరువాత సమయాన్నిబట్టి రెండవ ఐటెమ్‌ను కూడా చేపడదాం.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : (శాసనసభ నియోజక వర్గం) సార్, మంత్రులెవరూ లేరు కదా.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : సార్, ప్రశ్నకు సమాధానంచెప్పే మంత్రి ఎవరూలేరు. The very purpose of the sanctity sanctum of the Question Hour is being defeated here. ఈ మాదిరి జరుగుతోంటే ఇది ఎందుకుసార్. ఏదో ఒక పద్ధతి ప్రకారం మైండ్‌గేమ్ ఏమైనా ఆడుతున్నారా? ఒక్క మంత్రిలేరు. పిలిచేదానికి చీఫ్ విప్ లేరు. విప్ లేరు. ఈ పరిస్థితి ఇంతవరకూ జరగలేదు. ఎప్పుడైనా ఇట్లాంటిది జరిగిందా? దీనిమీద సీరియస్‌గా ఏదో ఒక నిర్ణయం ఇప్పుడు ప్రకటించడం మంచిది సార్.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : సార్, తమరికి సమాచారమిచ్చి అనివార్య పరిస్థితుల్లో రాలేకపోతున్నామని తెలియపరిచి తమరు ఆమోదిస్తే అది ఓ.కె. అసలు మీకు కానీ, సభకు కానీ సమాచారమివ్వకుండా ప్రభుత్వం వైపు నుంచి గైర్హాజరు అవడం చాలా అభ్యంతరకరమైన అంశం.

MR. CHAIRMAN: Now, I will take up Question Hour.

(2) <u>ప్రశ్నోత్తరాలు ః</u>

## అనంతపురంలో ఐ.టి. పరిశ్రమలు

ప్రశ్న నెం. 8179 (98)
శ్రీ మెట్టు గోవిందరెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సమాచార & పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక విజ్ఞాన, ఎలక్ట్రానిక్ & కమ్యూనికేషన్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లాలో ఐటి పరిశ్రమల స్థాపనకు ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన సమాచారం & పౌరసంబంధాలు, సమాచార సాంకేతిక విజ్ఞాన ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ శాఖ మంత్రి (డా. పల్లె రఘునాథరెడ్డి):

అ) లేదండీ.

ఆ) అయితే, ఐటి కంపెనీలు ముందుకు వచ్చి ప్లగ్ & ప్లే విధానంలో వారి కార్యకలాపాలను ప్రారంభించేలా ఆకర్షించడానికి అనంతపురములోని జెఎన్‌టియు క్యాంపస్‌లో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ. 7.5 కోట్ల అంచనాతో ఒక ఐటి ఇంక్యుబేషన్ టవరును నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటిఇ & సి శాఖ ప్రతిపాదించింది. ఈ టవరును ఏపిఐఐసి పూర్తి చేస్తుంది. 15,000 చదరపు అడుగుల కార్యాలయ విస్తీర్ణాన్ని కలిగిఉంటుంది.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానిక సంస్థల నియోజక వర్గం – అనంతపురం)ః అనంతపురం జిల్లా కర్నాటకు సరిహద్దులో ఉంది. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఒక గంటలో చేరుకోవచ్చు. మంచి రహదారి సదుపాయం కూడా ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐ.టికి చాలా ప్రాధాన్యత ఇవ్వాలనే దృష్టితో మంత్రిగారు కూడా రెండు, మూడు సార్లు బెంగుళూరుకు కూడా వెళ్ళిరావడం జరిగింది. మంత్రిగారిని సూటిగా కోరేదేమంటే మీరు బెంగుళూరుకు వెళ్ళి వచ్చిన తరువాత ఎన్ని ఐటి కంపెనీ ఇండస్ట్రీలు పెడతామని మీ దగ్గరకు వచ్చినారు? భూమి కావాలని ఎవరైనా విచారించారా? ఎంత పెట్టుబడి పెడతామని చెప్పారా? అదేవిధంగా ఎంతమందికి ఉద్యోగకల్పన జరిగే అవకాశముందనే విషయాలను మంత్రిగారు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి సారధ్యంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఐటి ఇండస్ట్రీస్, ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందితేనే ఈ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ప్రగాఢంగా నమ్ముతోంది. ఒకసారి మనం పరిశీలిస్తే సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎగుమతులు రూ.51,285కోట్లుంటే, రాష్ట్ర విభజన తరువాత ఇక్కడి టర్నోవర్ రూ.1622కోట్లు మాత్రమే.

అంటే ఎక్కడ రూ.51వేల కోట్లు, ఎక్కడ రూ.16 వందల కోట్లు. అదేవిధంగా ఉద్యోగాల కల్పన కూడా 3,24,850మంది సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే విడిపోయిన తరువాత 21,794 మాత్రమే ఉన్నారు. అంటే ఇది స్క్రాట్చ్ నుండి దీనిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మూడు పాలసీలు పెట్టింది. Electronic IT scratch Policy-2014, Electronic Policy-2014, Electronic Policy Innovation-2014, అని మూడు పద్ధతులు ప్రవేశపెట్టాము. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా ఫెసిలిటీస్, ఫ్లెక్సిబిలిటీస్, కన్సెషన్స్ ఇస్తూ భూమి, విద్యుచ్ఛక్తి, నీరు తదితర సౌకర్యాలను కల్పిస్తూ విదేశీ కంపెనీలను ఆకర్షిస్తున్నాం. వీటిలో భాగంగానే గౌరవ సభ్యులు గోవిందరెడ్డిగారు అడిగినట్లుగా అనంతపురం జిల్లాలో ఐటిఐర్‌ను ప్రతిపాదించాలి. కొన్ని ఐటి కంపెనీలను తీసుకురావాలి. ఎంతో వెనుకబడిన అనంతపురం జిల్లాకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతూ మొట్టమొదటిసారిగా జెఎన్‌టియులో రూ.7.5కోట్లు ఖర్చుచేసి ఒక ఇంక్యూబేటర్ సెంటర్‌ను ఏర్పాటుచేస్తున్నాం. దాంట్లో స్టార్టప్ కంపెనీలు వస్తాయి. ఒక 10 ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నాల్గవ సంవత్సరం చదువుకుంటూనే అక్కడ కంపెనీలను ప్రారంభించవచ్చు. అక్కడ లేపాక్షి నాలెడ్జ్ హబ్ అని గత ప్రభుత్వం 8,844 ఎకరాలు అప్పగించింది. దానినికూడా స్వాధీనం చేసుకోవాలి. అది ఎయిర్‌పోర్టుకు అతి సమీపంలో ఉంది కాబట్టి దానిని అభివృద్ధి చేయాలనే దృష్టితో ఉన్నాము. అదేవిధంగా అనంతపురంలోకూడా ఐటిఐఆర్ పెట్టాలనే ప్రతిపాదనలు పెట్టాము. ఈ మధ్యకాలంలోనే కప్పలగడ్డ ప్రాంతంలోనూ, చిలమతూరు ప్రాంతంలోనూ స్థలాన్ని ఇవ్వమని చెప్పి ఏపిఐఐసికి ప్రతిపాదనలు పంపించాము. వాళ్ళు కూడా స్థలమిస్తామని మాకు రాశారు.

ఉ. 10.10

అక్కడ ఐటి పార్కు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు వెడుతోంది. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, సుమారు 32 కంపెనీలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. వీటియొక్క పెట్టుబడి సుమారు రూ.2,892కోట్లు. వీటికోసం సుమారు 66 ఎకరాల 95 సెంట్ల భూమిని అదనంగా కేటాయించాము. అందులో సుమారు 27,305మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. Starters promoted 50 వరకు ఇచ్చాము.

అంతేగాకుండా, 27-07-2014న విప్రో కంపెనీకి 4.3ఎకరాల స్థలం ఇస్తే, అందులో సుమారు 6,400 మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగింది. 30-07-2014న టెక్ మహేంద్రా అనే ప్రతిష్ఠాత్మక కంపెనీ వస్తే దానికి కూడా 6 ఎకరాల స్థలాన్ని కేటాయించాము. ఆ కంపెనీ వారు సుమారు 5,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగింది. అలాగే, Sameer Electro Magnetic Testing, Defence Research Centre, Government of India ఒక కంపెనీని పెడతామని ముందుకు వస్తే, వారికి కూడా అనుమతులు ఇవ్వడం జరిగింది. 25-08-2014న Sree City has permitted EMC at Chittoor. Similarly, Ragamayuri has given permission to set up an Electro Magnetic cluster at Ananthapur. Aviation Academy at Visakhapatnam. Generation Company Product, Visakhapatnam, Skill Development Enhancement at Tirupathi, ITR Visakhapatnam, EMC at Kakinada. EMC at Viaskhapatnam పెందుర్తి వరకు పంపించడం జరిగింది. ఇంతేగాకుండా, consultative Committees of IT Industries

మొదటి సిసిఐటి సమావేశంలో 9 కంపెనీలు వస్తే, వాటికి అనుమతులు కూడా ఇచ్చాము. అందుకోసం సుమారు 3 ఎకరాల 40 సెంట్లను జతచేయడం కూడా జరిగింది. వారు సుమారు రూ.126కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. Therefore, they are providing an employment to 4,263 persons. In the second CCIT 9 కంపెనీలు వచ్చాయి. అందులో విజయనగరంలో 2, తిరుపతిలో 1, మిగిలినవి విశాఖపట్టణంలో ఉన్నాయి. వాటికి సుమారు 22.5 ఎకరాలు, రూ.1,425కోట్లు పెట్టుబడి పెట్టి, 8,400 ఉద్యోగాలు ఇస్తామని ఆ కంపెనీలు చెప్పడం జరిగింది. 3వ సిసిఐటి సమావేశంలో 3 కంపెనీలు వస్తే, విజయవాడ కు–1, విశాఖపట్టణానికి–1, ఇతర ప్రాంతంలో ఒక కంపెనీ వచ్చింది. They are promised to put up an investment of Rs.40 Crore and also providing employment. మా ప్రభుత్వం ఐటి కంపెనీలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో మేము చెన్నై, బెంగుళూరు వెళ్ళి పరిశీలించి వచ్చాము. ముఖ్యమంత్రిగారు స్విట్జర్లాండ్ వెళ్ళి వచ్చారు. నేను యుకె వెళ్ళి వచ్చాను. త్వరలోనే యుఎస్ వెడుతున్నాము. సాధ్యమైనంతవరకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా, మనస్ఫూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో ఐటి రంగం మరియు ఎలక్ట్రానిక్ రంగం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం ద్వారా ఈ రాష్ట్రం అభివృద్ధిలోకి రాగలదని ప్రగాఢంగా నమ్ముతున్నాం. దాని కోసం మనసా, వాచా, కర్మణా, త్రికరణ శుద్ధిగా పనిచేస్తుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మెట్టుగోవిందరెడ్డిగారి ప్రశ్న – 'తమలపాకుతో తానొకటి అంటే పూలమాలతో నేనిట్టన్నా' అన్నట్లుగా ఆయన అనంతపురం జిల్లా గురించి ఒక మాట చెప్పమంటే, ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల గురించి చెప్పేశారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు వద్దని అంటారా?

శ్రీ బి. చెంగల్ రాయుడు: నేను వద్దు అనను సార్. అనంతపురం జిల్లాకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక ఏమైనా మీ దగ్గర ఉందా అని సభ్యులు అడిగితే, ఆయన తమల పాకుతో ప్రేమతో ఇట్లా అన్నారు. పూలమాల వేసేశారు. Yes. I have accepted.

మిస్టర్ ఛైర్మన్ : వారికున్న భాషా పరిజ్ఞానము, వారికున్న చమత్కారము ....

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారు చాలా అభిమానస్తులు, ఆయనని అందరం గౌరవిస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన ఇక్కడ లీడర్ ఆఫ్ ది హౌస్, మెంబర్ ఆఫ్ ది హౌస్‌గా ఉన్నారు కదా?

శ్రీ బి. చెంగల్ రాయుడు : అవును, ఆయన ఇక్కడ చేశారు.

డా. పల్లె రఘునాథరెడ్డి : అవును అధ్యక్షా, నాకు కూడా ఈ కౌన్సిల్ అంటేనే ఇష్టం. ఎందుకంటే, ఇక్కడ సభ బాగా జరుగుతుంది. ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందరూ సహకరిస్తారు. అందరికీ విషయ పరిజ్ఞానం ఉంటుంది. పద్ధతి ప్రకారం సభ జరుగుతోంది. ఎక్కడా కూడా బౌండరీ లైన్ దాటిపోయే ప్రమాదం ఉండదు. నేను మూడు సార్లు శాసన సభకు ఎన్నికయ్యాను.

మిస్టర్ ఛైర్మన్ ః కానీ, సభలో జరిగే బిజినెస్ గురించి పత్రికలలో ఎక్కడా రావడం లేదని అంటున్నారు.

శ్రీమతి పమిడి శమంతకమణి ః అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే, సభలో కొట్టుకునేవి, తిట్టుకునేవి చూపిస్తున్నారు కానీ, మంచి చర్చలు జరిగేవి మాత్రం ఛానల్సులో ఎక్కడా చూపించరు, పత్రికలలో వ్రాయరు. ఎక్కడా పెద్దల సభ అని పెద్దలను గౌరవించడం లేదు అధ్యక్షా.

శ్రీ మహ్మద్ జానీ ః (శాసనసభ నియోజక వర్గం) సార్, మంత్రిగారే సమాచార శాఖ మంత్రి.

మిస్టర్ ఛైర్మన్ ః డెప్యూటీ ఛైర్మన్‌గారు వచ్చిన తరువాత he has taken a special initiative. చెప్పండి సార్.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా సభలో ఇద్దరు మంత్రులకు ప్రశ్నలు వేయాలంటే, మొత్తం సభ అంతా హడలిపోతోంది. అందులో ఒకరు మా రఘునాథ అన్నకు...

మిస్టర్ ఛైర్మన్ ః మీరు లేవనెత్తిన అంశం ఏమిటంటే, ప్రెస్‌లో మేము మాట్లాడేది రావడం లేదంటే, మొన్న డెప్యూటీ ఛైర్మన్ స్పెషల్ ఎఫర్ట్ చేశారు. వారు ప్రెస్ వారిని పిలిచి మాట్లాడారు. మేము చేసిన ఎఫర్ట్ అంతా ఆయన చేస్తున్నారు. నేను కొంతవరకు చేసి వదిలే శాను. ఆ తరువాత ఆయన చేసి సాధించారు. అయినా, ఫలితాలు అదేవిధంగా వచ్చాయి. గౌరవ సభ్యురాలు, సీనియర్ మెంబర్ శ్రీమతి పమిడి శమంతకమణి గారు కూడా చెప్పారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, అల్లరి చేసే వారికి ఇచ్చే ప్రచారం, సవ్యంగా జరిగే చర్చల వైపు రావడం లేదు. ప్రెస్‌ను 4వ ఎస్టేట్ అంటారు. వారు చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించి ఎన్నిసార్లు అప్పీల్ చేసినా సమర్థవంతమైన చర్చలకు స్థానం లభించడం లేదు. సభలో ఏదైతే అల్లరిగా జరుగుతుందో, సభ్య సమాజం సిగ్గుపడుతుందో వాటికే ప్రాధాన్యం ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరి అవి ఎప్పుడు ఆగుతాయో తెలియడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః నిజమే, మొన్న సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ గారు, డా. ఎం. గేయానంద్, శ్రీ సి. రామచంద్రయ్యగారు అంగన్ వాడీలకు సంబంధించిన అంశంలో చాలా నినాదాలు, ప్లకార్డులు ప్రదర్శించి, తరువాత రాజీ మార్గానికి వచ్చారు. ఆ తరువాత ఇక్కడున్న కొంతమంది అధికార పార్టీ సభ్యులు చొరవ తీసుకుని, ప్రతిపక్ష సభ్యులను తీసుకువెళ్ళి, వారికి మార్గాన్ని చూపించారు. ముఖ్యమంత్రిగారు వారి ఛాంబర్‌లో అందరినీ పిలిచి మాట్లాడారు. అప్పుడు వారు వెంటనే–సార్ మీరు చేసిన దానికి ఫలితం దొరికిందని, మీరు ప్లకార్డులు వద్దన్నా, అయినా మేము ప్రదర్శించడానికి మీరు కూడా అనుమతించారని అన్నారు. దాని

తరువాత అందరూ ధన్యవాదాలు కూడా చెప్పారు. ప్రభుత్వం చేసిన కృషికి వెంటనే స్పందించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఆ మాటలు ఒక్కటీ పత్రికలలో, వార్తలలో ఎక్కడా రాలేదు. ప్లకార్డుల గురించి వ్రాశారు. నిజంగా ఇది బాధాకరమైన విషయం. There is a wrong. The Fourth Estate must play a pivotal role in spreading the news in the Society. చంద్రశేఖర రావు గారు... ఈ విషయం నాతో చాలామంది అన్నారు. ఆరోజున ప్రభుత్వం వెంటనే వారిని పిలిపించి మాట్లాడినందుకు, ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినందుకు సంతోషపడి సభలో ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యులందరూ ధన్యవాదాలు చెప్పినందుకు ఒక వాక్యం కూడా వ్రాయలేదు. వారేమో, భీష్మించి, సభను అడ్డుకున్నది మాత్రం బ్రహ్మాండంగా వ్రాశారు. వాటి ఫలితం కూడా ప్రతిపక్ష సభ్యులు, మంత్రులు, అధికార పక్ష సభ్యులు కూడా పై అంశాలు రాలేదని చెప్పారు. This part is in dark. సమాజ అభివృద్ధి కూడా సమాన స్థాయిలో ఉండాలి. మేము ఎంత చెప్పినా, సమాజంలో that is in the hands of Social Media. వాటికి సంబంధించి డెప్యూటీ ఛైర్మన్ చొరవ తీసుకుని వారితో మాట్లాడారు. నేను కొంతవరకు చేశాను, కాలేదంటే, డెప్యూటీ ఛైర్మన్ గారు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయినా, ఎక్కడ పొరపాటు జరిగిందో నాకు అర్థం కావడం లేదు.

వచ్చే నెల ఏప్రిల్ 8, 9, 10 తారీఖులలో Commonwealth Countriesతో we will discuss on Parliament - Social Media, Laws and the Legislation పైన మూడు రోజులపాటు విశాఖపట్టణంలో చర్చించబోతున్నారు. లోక్‌సభ సెక్రటరీ జనరల్ నాకు ఫోన్ చేసి, పై తేదీలను నిర్ణయించామని చెప్పారు. అందుకోసం సుమారు 50 దేశాల నుంచి నిపుణులు వస్తున్నారని చెప్పారు. మన దగ్గర నుంచి కూడా ...

శ్రీ సింగం బసవపున్నయ్య : (శాసనసభ నియోజక వర్గం) మా టర్మ్ అయిపోతోంది సార్...

మిస్టర్ ఛైర్మన్ : ఉండండి మహాశయా ! నేను మీరు మాట్లాడలేదని గుర్తించాను. ఎందుకు మాట్లాడలేదా అనుకున్నాను. ముందు నన్ను చెప్పనివ్వండి. మీరు స్థానికులు, మీకు ఎందుకు. ఇతర దేశాల నుంచి చాలా మంది వస్తున్నారు. విశాఖపట్టణం మీకు తెలిసిందే. కాబట్టి, ప్రపంచ దేశాలకు కూడా సోషల్ మీడియా పైన ఒక విధమైనటువంటి భావం, బాధ్యత ఉంది. వాటిని గుర్తించే ఈ టాపిక్‌ని పెట్టారు. ఇక్కడ తాము పెట్టుకుంటే host Country గా మనం ముందుకు వచ్చి వ్రాశాము. మన స్పీకర్ శ్రీ కోడెల శివప్రసాద్ గారు ఇనీషియేటివ్ తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా అంగీకారం తెలియజేశారు. ఇదంతా చేసిన తరువాతనే మన దగ్గర పెట్టుకున్నాం. అక్కడ కూడా ఈ అంశంపైన చర్చించబోతున్నాము. మనం ఎంత చేసినా వారిలో కూడా కొంత విశాల భావన రావాలి. వారి అభిప్రాయాలు కూడా చెప్పవచ్చు. వారికి ఉండే ఈతి బాధలు మనకు తెలియదు. దీనికి పరిష్కారం చాలా అవసరం. మనం పార్లమెంటులో ఎన్ని చట్టాలు చేసినప్పటికీ ఎక్కువగా సోషల్ మీడియా పైనే ఆధారపడి ఉంటుంది. వాళ్ళల్లో connective communication ఎక్కువ ఉంటుంది. మనం ఏం చేసినా కూడా, వారి ద్వారానే ప్రజల దగ్గరకు వెడతాము కాబట్టి, వారిపైనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. మీరందరూ దానిని గుర్తించవలసిందిగా చెపుతున్నాను.

ఉ. 10.20

శ్రీమతి పి.శమంతకమణి : అధ్యక్షా, మీరు చెప్పారు కాబట్టి, మా ఆవేదనని తెలియజేయాలనుకున్నాము. ఇటీవల రోజూ పేపర్లలో చూస్తున్నాము. అసెంబ్లీ గురించే పత్రికల వారు ఒక పేజీ ప్రత్యేకంగా పెడతారు. ఆ పేజీలో అగ్లీ సీన్లు, అనరాని మాటలు, బూతు మాటలన్నీ రాస్తుంటారు. మీడియాలో చూస్తే, కాలితో ఇట్లా అనేది, చేత్తో ఇట్లా అనేది, ఇట్లిట్లా అనేది.. ఇవన్నీ చూపిస్తారు. ఇక్కడున్న వాళ్లందరం పెద్దవాళ్లం. ఎంతో గంభీరంగా ఈ సభ నడు స్తోంది. మీకు మేమెంతో గౌరవం ఇస్తున్నాము. చిన్నవాడైన డెప్యూటీ ఛైర్మన్‌కు కూడా మేమెంతో గౌరవమిస్తున్నాము. ఇక్కడ విలువైన చర్చలు అనేక ం జరుగుతున్నాయి. ఎంత విలువైన చర్చలంటే, ప్రజా సంక్షేమం కోసం, అట్టడుగు ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఇక్కడ చర్చలు జరుగుతున్నాయి. సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు గారు గానీ, డా.ఎం. గేయానంద్ గారు గానీ, శ్రీ బి. చంగల్ రాయుడు గారు గానీ, శ్రీ ఎంవిఎస్ శర్మ గారు గానీ అనేక విషయాలు సభ దృష్టికి తీసుకువస్తున్నారు. కానీ, అవి ఏ మాత్రం పత్రికల్లో వ్రాయడం లేదు. ఇక్కడ ఇద్దరం మహిళలున్నాము, ప్రజా సమస్యలపై ఎంతగా పోరాడుతు న్నాం? అవి కూడా చూపించరు. రేపటి నుండి మేం కూడా అలాంటి అగ్లీ సీన్లు ఎక్కడ చూపించ మంటారు అధ్యక్షా! మాకు చేతా కాదు, మాకు నోరూ రాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, ఇది క్వశ్చన్‌కు సంబంధించిన సప్లిమెంటరీ. ఐటీ సెక్టార్‌కి సంబంధించిన డెవలప్‌మెంట్ చంద్రబాబు నాయుడు గారి పీరియడ్‌లో హైదరాబాదు కేంద్రంగానే డెవలప్ అయిన ఫలితంగా ఎగుమతులు, ఆదాయాలన్నీ హైదరాబాదుకే వస్తు న్నాయి. మొత్తం 13 జిల్లాల్లో చూస్తే, అవి లేని వాటి కిందే లెక్క. అయితే, గతంలో జరిగిన పొర పాట్లు భవిష్యత్తులో కొనసాగకుండా, మనం ఎట్లాగూ జీరో నుండి ప్రారంభించవలసిన దశలో ఉన్నాం కాబట్టి, తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. రెండవదేమంటే – గతంలో రాబోయే రోజుల్లో ఐటీ ఇండస్ట్రీలో గేమింగ్ అండ్ యానిమేషన్‌కు సంబంధించి సాలీనా ఇరవై వేల కోట్ల రూపాయల మార్కెట్ ఉండబోతోంది. దాని కొరకు గేమింగ్ అండ్ యానిమేషన్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఒక టవర్‌ని ఏర్పాటు చేసి, అంతర్జాతీయ సంస్థల్ని ఆహ్వానించి, ఇక్కడ స్థానికంగా ఉన్నటువంటి విద్యార్థుల్ని, టెక్నీషియన్లని ప్రమోట్ చేయాలని గత సమైక్య రాష్ట్రంలోని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. దానికి సంబంధించి, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో ఐటిఐఆర్‌కు సంబంధించిన ప్రణాళికను కేంద్రం అప్రూవ్ చేసింది. అందులో ఒక భాగాన్ని విశాఖపట్నానికి కూడా కేటాయించారు. నేను మనవి చేసేదేమంటే, బెంగుళూరుకు ఆనుకుని ఉన్నది, ట్రాన్స్‌పోర్టేషన్‌కు అనుకూలంగా ఉన్నది, ల్యాండ్ లభ్యత బాగా విస్తృతంగా ఉన్న ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఈ గేమింగ్ అండ్ యానిమేషన్ టవర్స్ ఏర్పాటు చేసి, అంతర్జాతీయ స్థాయిలో ఆహ్వానించి, ఆ ఇరవై వేల కోట్ల రూపాయల మార్కెట్‌ని రాబట్టుకుంటే, ఒకవైపు ఉపాధి కల్పనకు తోడ్పడుతుంది, మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని ఇంప్రూవ్ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది కాబట్టి, దీని మీద ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపడుతుందా, ఆ వైపున ఆలోచన చేస్తుందా అన్నది మంత్రి గారి సమాధానంలో ప్రస్తావించకపోవడం చాలా విచారకం. ఆ విషయాన్ని గౌరవ మంత్రి గారు పరిశీలించాలని కోరుతున్నాను.

చివరిగా, మన కౌన్సిల్లో జరిగే చర్చలు అటు ఎలక్ట్రానిక్ మీడియాలో గానీ, ఇటు ప్రింట్ మీడియాలో గానీ కవర్ కావడం లేదు. పూర్తిగా బ్లాక్ చేసిన వాతావరణం కనపడుతోంది. మేం ఇంటికి వెళితే, మా ఆఫీసుల్లో మిత్రులు గానీ అడిగితే, అసలు మీరు మాట్లాడిన విషయాలు ఎందుకు పత్రికల్లో రావడం లేదు, మీరు అసలు మాట్లాడుతున్నారా, లేదా, అసలు మీ కౌన్సిలు ఫంక్షన్ అవుతోందా, లేదా అన్న సందేహాలు వాళ్లకు వస్తున్నాయి. అందువల్ల, నేను మనవి చేసే దేమంటే – ఇక్కడ కూర్చున్న జర్నలిస్ట్ మిత్రులు వాళ్ల డ్యూటీలు వాళ్లు చేస్తుండవచ్చు. పత్రికలకు, లేదా ఆయా మీడియా సంస్థలకు అధిపతులైనటువంటి వాళ్లు, వాళ్ల వైఖరిని బట్టి వాటిల్లో కవరేజ్ అనేది ఉంటుంది.

నేను మనవి చేసేదేమంటే – ఈ దేశం అత్యంత విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న రోజుల్లో ఫోర్త్ ఎస్టేట్ అని చెప్పుకుంటున్న పత్రికలు, ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలోనూ, పౌర సమాజాన్ని ఉద్రేకపరచడంలోనూ, ఉత్సాహపరచడంలోనూ, పోరాటానికి దించడంలోనూ అనితర సాధ్యమైన పాత్రను పోషించాయి. అలాంటివి, ప్రపంచీకరణ, కమర్షియలైజేషన్ ప్రభావంలోకి నెట్టివేయబడి, పీపుల్స్ వాయిస్ కంటే, బిజినెస్ వాయిస్‌కే ఎక్కువ అవకాశమిస్తున్న నేపథ్యంలో, దీని మీద ప్రత్యేకించిన ఎఫర్టు ప్రభుత్వం వైపు నుండి పెట్టకుండా, క్రింద నుండి ఏదో జర్నలిస్టులు చేస్తున్నారు, రిపోర్టర్లు చేస్తున్నారనే అని అనడం కంటే, దీని వెనకున్నటువంటి సామాజిక, ఆర్థిక, వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, స్టేక్ హోల్డర్లందర్నీ ఇన్‌వాల్వ్ చేసి ఒక పాలసీని ప్రభుత్వం తీసుకు రావాలి. అసెంబ్లీలో జరిగే చర్చలను మీడియా కవర్ చేయాల్సిందే, చూపించాల్సిందే. అయితే, అదే సమ యంలో కౌన్సిల్లో జరిగే చర్చలను కూడా చూపించాలి. ఒకవేళ ఫోర్త్ ఎస్టేట్‌కు ఈ కౌన్సిల్ కొనసాగడం అనవసరమని అనిపిస్తే, కనీసం ఆ విషయం మీదనన్నా వాళ్లని వ్యాసాలు వ్రాయమనండి. ఇది అవసరం లేదనుకుంటే తీసేద్దాం. అంతేగానీ, ఇది ఉండే దగ్గర ఉండాలని, ఏదో సిక్స్త్ ఫింగర్ మాదిరిగా భావిస్తుంటే మాత్రం ప్రభుత్వ విధి నిర్వహణలో దీన్ని కూడా ఒక లోపంగా భావించాల్సి వస్తుంది. అలాగే, ఫోర్త్ ఎస్టేట్ యొక్క సోషల్ రెస్పాన్సిబిలిటీ అని మీరు ఇంతకు ముందు ఏదైతే చెప్పారో, దీన్ని ఫోర్త్ ఎస్టేట్ బిజినెస్ ఇంట్రస్ట్‌కు సబ్‌లైమ్ అయ్యేటట్లు గానూ, సరెండర్ అయ్యేటట్లు గానూ పరిణమించడం చూస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాద ఘంటికలు మ్రోగిస్తోందనే విషయాన్ని మీ ద్వారా పత్రికల వారికి, సభకి మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు : అధ్యక్షా, ప్రస్తుతం కౌన్సిల్లో జరుగుతున్న చర్చలకు మీడియాలో కవరేజ్ లేనటువంటి విషయంపై మనమంతా ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. నేను గతంలో ఒక పేపర్లో చూశాను. ఆ రోజు రూపాయి విలువ పడిపోయింది. కోనేరు హంపీ గారికి ప్రపంచ ఛాంపియన్‌షిప్ వచ్చింది. ఈ రెండు వార్తలూ ఎక్కడో నాలుగవ పేజీలో వేశారు. ఏదైతే రాయకూడదో, అది మాత్రం ఫ్రంట్ పేజీలో బాక్స్ ఐటెం క్రింద పెట్టారు. ఏమని! " తారాచౌదరి జూబ్లీహిల్స్‌లో పట్టుబడ్డది" అని వేశారు. తారా చౌదరి దొరికిందంట!

శ్రీ సింగం బసవపున్నయ్య: తారా చౌదరి ఎవరండీ?

శ్రీ బి.చెంగల్ రాయుడుః ఆమె విషయం మనకు తెలియదు. ఆ పదాలు ఉపయోగించడం కూడా సభ్యత కాదు.

మిస్టర్ ఛైర్మన్ః మీరు మాట్లాడకండి బసవ పున్నయ్య గారూ.. మీరు సీనియర్ మెంబరు. మీరు ప్రొటెం ఛైర్మన్‌గా కూడా పని చేశారు. మీరిలా మధ్యలో మాట్లాడుతూ బ్రేకేస్తే, సభ్యులు ఎలా ముందుకు వెళతారు? I will give you the mike. Whatever you want to say, you will have time. Please wait for sometime.

శ్రీ బి.చెంగల్ రాయుడు ః అధ్యక్షా, అలా తారా చౌదరి గురించి బ్యానర్ ఐటెం వచ్చింది. రూపాయి విలువ పడిపోయిందనేది చిన్న ముక్క వచ్చింది. ప్రపంచ రికార్డు బద్దలు కొట్టిన హంపీ గారి పేరు నాలుగవ పేజీలో వచ్చింది సార్. ఆమె ప్రపంచాన్ని జయించింది. దీనికి సంబంధించి ఒక రెమిడీ మీరే చూపించాలి, ఒక రీసెర్చ్ వింగ్ డెవలప్ చేయాలి. కౌన్సిల్‌కు పెద్దగా ప్రచారం జరగలేదు కాబట్టి, దీనికి ఏం చేస్తే ప్రచారం జరుగుతుందనే విషయంలో నాకు తెలిసిన రెండు సూచనలున్నాయి. అవి చెబుతాను. కౌన్సిల్లో వీడియోలు బయటకివ్వండి. మా ఏరియాలో టీవీ ఛానెల్లో వేయించుకుని చూపించుకుంటాము. మేము ఫలానా విషయాలు మాట్లాడామని చూపించుకుంటాము. మంత్రులు అడిగితే, ఎవరి ప్రసంగాలు వాళ్లకిచ్చేయండి. మాకు తెలిసిన ప్రైవేటు ఛానెళ్లు అన్నింటికీ పెట్టేసి మేమిది మాట్లాడామని తెలిసేలా ప్రసారం చేసుకునేందుకు పర్మిషన్ అన్నా ఇప్పించండి సార్. మేము మాట్లాడేదేమిటో ఎవరికీ తెలియడం లేదు. మేము రోజూ సభకు వస్తూనే ఉన్నాము, ఇంత బాగా ప్రిపేరౌతున్నాము, మాట్లాడుతున్నాము. అయినా, ఒక్క ముక్క కూడా టీవీల్లో గానీ, పేపర్లలో గానీ రావడం లేదని ఇంట్లో వాళ్లు, ఊళ్లో వాళ్లు, వీధిలో వాళ్లు కూడా అడుగుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః చెంగల్‌రాయుడు గారూ, గతంలో ఈ సభలో ఒక సంఘటన జరిగింది. నాకు గుర్తుకు వస్తోంది. ఒక రోజు సభ్యులు శ్రీ చుక్కా రామయ్య గారు వాకౌట్ చేశారు. అప్పుడు, సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారు కూడా ఉన్నారనుకుంటాను. ఆయన వాకౌట్ చేసినప్పుడు ఒక మాటన్నాను. రామయ్య గారూ... మీరు కూడా వాకౌట్ చేస్తే మేం ఇక్క డుండటం అనవసరం అని అన్నాను. అప్పుడు మంత్రి గారు నాకు తెలుసు మీరు ఎందుకు చేస్తున్నారనేది అని అన్నారు. తిరిగి చుక్కా రామయ్య గారు మరి తెలిసి కూడా ఎందుకు అడ గాలి అని అన్నారు. మీరు సీట్లో కూర్చుని మాట్లాడితే నేను చెబుతాను అని అన్నారు. మీరు చెప్పేది నాకు తెలుసు. మిగతా సభ్యులకు కూడా తెలుస్తుంది, టీ బ్రేక్‌లో చెప్పమన్నారు. టీ బ్రేక్‌లో కూర్చున్నారు. వాకౌట్ చేయలేదు. టీ బ్రేక్‌లో వారు ఏం చెప్పారంటే – నిన్న ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు గురించి, హాస్టల్స్ గురించి, స్టడీస్ గురించి డీటైల్డుగా మాట్లాడేందుకు నాకు ఎలాట్ చేసింది 15 నిమిషాలు, కానీ 45 నిమిషాలిచ్చారు.

ఉ. 10.30

అధికార పక్ష సభ్యులు కాని, ప్రతిపక్ష సభ్యులు కాని, మంత్రులు అందరూ బాగా విన్నారు. హాస్టళ్లను ఏ విధంగా రెక్టిఫై చేయాలి, కరెక్ట్ చేయాలి, స్టడీస్, స్టూడెంట్స్‌కు సంబంధించి మంచి సజెషన్స్ ఇచ్చారని చెప్పారు. వాళ్ల పత్రికలలో వ్రాసింది ఏమిటంటే.. మొదట ప్లకార్డులతో వచ్చింది, లేకపోతే అడిగింది వ్రాశారు. అందరితోపాటు చుక్కా రామయ్య

గారు కూడా మాట్లాడారు అని వ్రాసారు. అదే నేను వాకౌట్ చేసి మీడియాలో చెపితే అప్పుడు అన్నీ వస్తాయి. వాకౌట్ చేసి మీడియా పాయింట్‌లో చెప్పిన పాయింట్లే పేపర్లో వస్తాయి కాని, సభలో చెప్పింది రావడం లేదు కాబట్టి వాకౌట్ చేసి వెళదామని చెప్పాను. అంతవరకు నాకు వాకౌట్ చేయాలని కాని, ప్రొటెస్ట్ చేసి బయటకు పోవాలనే దృష్టి కాని లేదని, చెప్పేదేదో ఇక్కడే నేను చెపుతాను అని టీ బ్రేక్‌లో నాతో చెప్పారు. ఆ విషయాలన్నీ సభలో చెబితే బాగుండదు అందుకే నేను వద్దన్నాను అని టీ బ్రేక్‌లో చెప్పారు. హౌస్‌లో కూడా ఇదే ప్రస్తావన చేశారు. ఎందుకో ఇది మీడియా వాళ్లకు అలవాటైనట్లున్నది. మీడియా వాళ్లకు ఇక్కడ చెప్పిన దాని కన్నా మీడియా పాయింట్‌లో చెప్పిందే వ్రాస్తున్నారు. మీడియా పాయింట్‌లో చెప్పింది వ్రాయ వద్దని మేము అనం. ఇక్కడ చెప్పిన దానిని కూడా వ్రాస్తే బాగుంటుంది కదా. 'గూడా' అనే దానికి బదులు ఫలానా విషయాలు మాట్లాడారని వ్రాస్తే బాగుంటుంది కదా.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అధ్యక్షా, దీనికి ఒక రీసెర్చ్ వింగ్‌ను ఏర్పాటు చేయండి. How to get our news in the paper. (ఆంధ్రప్రదేశ్ మ్యాగ్జైన్‌ను చూపిస్తూ) ప్రభుత్వం ప్రచురించిన పుస్తకంలో కూడా వాళ్లదే తందానాతానా, తందానాతానా అని అనుకుంటున్నారు కాని మా మాటలను కూడా రెండు ముక్కలు వ్రాస్తే దీనిలో పోయేదేముంది? ప్రభుత్వం ప్రచురించే బుక్‌లో వ్రాయకపోతిరి. మీడియా వాళ్లు వ్రాయకపోతిరి. నాకు జనరల్‌గా బుక్స్ చదివే అలవాటుంది. మొన్న ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు కూడా నేను చదివిన వాటిల్లో కొన్ని చెప్పాను. వీక్లీలో రావు, డైలీలో రావు, న్యూస్ ఛానల్లో రావు. మేము సభకు 10 గంటలకే వచ్చి కూర్చుంటున్నామంటే ఎవరూ నమ్మడం లేదు. అసెంబ్లీతో పాటు కౌన్సిల్ కూడా జరుగుతుందంటే ఎవరూ నమ్మడం లేదు. దీనికి ఏదైనా ఒక మార్గం మీరే కనిపెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః బసవ పున్నయ్య గారూ, Your experiences, your observations చెప్పండి.

శ్రీ సింగం బసవపున్నయ్య ః అధ్యక్షా, నేనేమి చెప్పలేను.

మిస్టర్ ఛైర్మన్ః ఊరికే కూర్చుని మాట్లాడతారు. కామెంట్ చేస్తారు. బసవ పున్నయ్య గారూ, మీకు చాలా అనుభవం ఉంది. చంగల్ రాయుడుగారూ, బసవ పున్నయ్యగారు మంచి అడ్వకేట్. క్రిమినల్ లాయర్. గుంటూరులో వారికి మంచి పేరుంది. Senior Member of the Guntur Bar Association.

శ్రీ బి. చెంగల్ రాయుడుః అధ్యక్షా, బసవ పున్నయ్యగారు ఫ్యాంట్ వేసుకుంటే మాట్లాడతారు, పంచె కట్టుకుంటే మాట్లాడలేరు.

శ్రీమతి పమిడి శమంతకమణి ః అధ్యక్షా, మీరు చెప్పింది నూటికి నూరు పాళ్లు సత్యం. ఎందుకంటే మొన్ననే మా నియోజకవర్గం నుండి ఒక పెద్దాయన అక్కా, నీ ఆరోగ్యం బాగా లేదా అని ఫోన్ చేశారు. అదేమిటి నేను ఆరోగ్యంగానే ఉన్నాను. రోజూ కౌన్సిల్‌కు వెళుతున్నాను. లేదు అక్కా, పాప ప్రతి రోజూ కనపడుతుంది కాని, మీరు కనపడడం లేదు. మొన్న మాత్రం రావెల కిషోర్ బాబు గారి ప్రక్కన కూర్చొని మాట్లడింది మాత్రం కనపడింది తప్ప ఆ తరువాత

కనపడడం లేదు. ఏమన్నా అనారోగ్యంగా ఉన్నావా అక్కా అని మాట్లాడాడు. ఇది ఎంత బాధాకరం. ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం వరకు ఖచ్చితంగా బొడ్రాయిలాగా సభలో కూర్చొనే దానిని నేను. టీ బ్రేక్ తరువాత కూడా వచ్చి సభ అయిపోయేంతవరకు ఉంటాను. ఈ రకంగా నన్ను మా నియోజకవర్గంలో అనారోగ్యంగా తీర్చిదిద్దితే పత్రికల వాళ్లకు ఎంత పాపం వస్తుంది? దయచేసి కనికరించమని వాళ్లకు చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్: వాళ్లు ఏమి చెబుతున్నారంటే, మేము వ్రాసి పంపిస్తున్నాం సార్ అని అంటున్నారు, మధ్యలో ఏమవుతుందో తెలియడం లేదు. In their absence also, I must represent their view point. టీ బ్రేక్‌లో మనం టైం ఇస్తే వాళ్లు వస్తారు. కొద్ది సేపు ఆప్యాయంగా మాట్లాడతారు. చాలా బాగా మాట్లాడతారు. వాళ్లు ఏమంటారంటే.. మేము వ్రాసి పంపిస్తున్నామని అంటారు. వ్రాసి పంపిస్తే ఎమవుతుంది? డెస్క్ దగ్గర మిస్ అవుతుందా? ఉన్న విషయం ఇది.

మంత్రి రఘునాథ రెడ్డి గారిని ఉద్దేశించి...అదేదో సరిగ్గా సంబంధిత మంత్రి గారైన మీ టైంలోనే రైజ్ అయింది. మీ క్వశ్చన్ అప్పుడే ఈ అంశం వచ్చింది. You are concerned Minister also.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మీడియాలో శాసన మండలి గురించి ప్రాచుర్యం సరిగా లేదనేది వాస్తవం. Media plays a pivotal role in the democracy and crucial role also. ముఖ్యంగా చూచినట్లయితే.. మీడియాతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తులు రాజకీయ నాయకులు. వారికి మన అవసరముంటుంది. మనకు వారి అవసరముంటుంది. ఉభయకుశలోపరి. ఎందుచేతనంటే.. 2007 వ సంవత్సరం నుండి నేను శాసన పరిషత్తు సభ్యునిగా ఉండడంతో వారితో అత్యంత సన్నిహితంగా మెలిగేటటువంటి వారము. పార్టీలో కూడా చిరకాలంగా ఉండడం వల్ల గడచిన మూడు దశాబ్దాలుగా వారితో సన్నిహితంగా చూడడం కూడా జరిగింది. వాళ్లు చేసేటటువంటి కృషి వాళ్లు చేస్తున్నారు. కాని, ఇక్కడ ఏమవుతుందంటే.. అక్కడ కావలసినంత స్పేస్ లేదా? లేకపోతే శాసన పరిషత్తులో ఏ విధమైన sensational activities జరగడం లేదనే ఉద్దేశంతో వ్రాయడం లేదా అనేది ఒకోసారి అనుమానం వస్తోంది. మిత్రులైన కొద్దిమంది పాత్రికేయులను అడిగినప్పుడు కూడా మేమైతే వ్రాసి పంపిస్తున్నాం కాని పత్రికలలో రావడం లేదు. అధ్యక్షా, నేను ప్రత్యేకంగా చెప్పేదేమిటంటే.. ఇప్పటికే సంబంధిత పాత్రికేయులందరిని కొన్నిసార్లు పిలిచి, మీడియా అడ్వైజరీ కమిటీని కూడా పిలిచి, వారితో మనకున్నటువంటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లి మాతో సహకరించండి, శాసన మండలికి కూడా సముచితమైన ప్రాధాన్యాన్ని ఇవ్వకపోతే పెద్దల సభకు సరైన గౌరవం రాదనే ఉద్దేశంతో ఇప్పటికే నాలుగైదు సార్లు మీరు పిలవడం కూడా జరిగింది. నా ఉద్దేశం ఏమిటంటే.. చీఫ్ ఎడిటర్లుగా ఉన్నటువంటి వారు కాని, ఆ యాజమాన్యాలు కాని ఇక్కడకు రావడానికి ఇబ్బంది ఉంటే కనీసం మనలో ఎవరో ఒకరు మీరు కాని, డెప్యూటీ ఛైర్మన్ గారు కాని వారి స్థాయిని బట్టి ఎవరో ఒకరు వారిని ఒకసారి ప్రత్యక్షంగా కలిసి, ప్రత్యేకంగా వారితో ఒక భేటీ ఏర్పాటు చేసుకొని ఈ విధమైన ఇబ్బందులున్నాయి, కనీసం ఈ శాసన మండలి సమావేశాలు జరిగే సమయంలోనైనా ఒక క్వార్టర్ పేజీ కాని, 8 వ వంతు పేజీ కాని దీనికి కేటాయిస్తే సరిపోతుంది. At least, ఫలానా పేజీలో శాసనమండలికి సంబంధించినటువంటి బిజినెస్ యాక్టివిటీస్ అన్నీ కూడా ఉంటాయని

తెలిస్తే, మేము ఆ పేజీ చూచుకొని మనం మాట్లాడింది వచ్చిందా? లేదా? అనేది తెలిసిపోతుంది. ఎక్కడ ఉందో వెతుక్కోవాలసిన అవసరం కూడా ఉండదు అని చెప్పాలి. రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా కొన్ని పేపర్లను చూసినట్లయితే.. డి.సి వంటి వాటిల్లో అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి ప్రత్యేకంగా ఒక పేజీలో వ్రాస్తున్నారు. అదే విధంగా, ఈరోజు శాసనమండలి గురించి కూడా వ్రాస్తే బాగుంటుంది. శాసన సభకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. అక్కడ సంఖ్యా బలం ఎక్కువగా ఉంది. అక్కడ బిజినెస్ కూడా ఎక్కువగా జరుగుతోంది. ఎందుకో ఈ శాసనమండలిలో సీరియస్‌గా లేదు అని వాళ్లు భావిస్తున్నారా లేక శాసన మండలి ఏముందిలే, వీళ్లకు పెద్దగా పవర్స్ లేవు, వీళ్లు చేసేదేమి లేదు అని అనుకుంటున్నారా అనేది ఒకసారి మీరు వారితో ప్రత్యక్షం కలిసి మాట్లాడినట్లయితే తెలుస్తుంది. వారిని మీరు ప్రత్యక్షంగా కలిసినట్లయితే కచ్చితంగా కొంత స్పేస్‌ను శాసన పరిషత్తు కోసం కేటాయిస్తారు. అది కూడా మనకు ఉపయోగపడుతుంది. ఇక్కడ చక్కని చర్చలు జరుగుతున్నాయి. ప్రతిభావంతులైన వారు, విభిన్న రంగాలకు చెందిన వ్యక్తులు ఇక్కడున్నారు. అటు ఉపాధ్యాయులు కావచ్చు, గ్రాడ్యుయేట్స్ కావచ్చు, లెజిస్లేటివ్ అసెంబ్లీ నుండి ఎలక్ట్ అయిన వారున్నారు,స్థానిక సంస్థల నుండి ఎలక్ట్ అయిన వారున్నారు. మేధా సంపత్తి కలిగిన నామినేటెడ్ వ్యక్తులున్నారు. ఐదు కేటగిరీలకు సంబంధించిన వ్యక్తులున్నారు. కార్మిక సంఘాల నుండి వచ్చిన చంద్రశేఖర రావు గారి లాంటి వారున్నారు. అనేకమైన విషయాలు ఇక్కడ చర్చకు వచ్చినప్పుడు అవి పత్రికలలో వస్తే ప్రజలకు తెలిసే విధంగా ఉంటుంది. దాని వల్ల లబ్ది చేకూరుతుంది. దాని వల్ల కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయనే ఉద్దేశంతో మనం అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశాం. కొన్ని సార్లు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. ఏదేమైనా, పాత్రికేయులు, ఇక్కడున్న మిత్రులందరూ కూడా దయచేసి సహకరించాలి. కచ్చితంగా ఈ విషయాలను, మన ఆవేదనను మీ యాజనాన్యాల దృష్టికి తీసుకెళ్లాలని ఇక్కడున్న పాత్రికేయ మిత్రులను కోరుతున్నాను. మనవైపు నుండి కూడా మీడియా అడ్వైజరీ కమిటీని మరొకసారి పిలిచి ఈ వ్యవహారాలన్నింటిని వారి దృష్టికి తీసుకెళ్లి, చీఫ్ ఎడిటర్లను కూడా ఒకసారి కలిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, శాసన పరిషత్తుకు మీడియా ప్రాధాన్యతను ఇవ్వడం లేదు, వాళ్లు మనం మాట్లాడిన దానిని వ్రాయడం లేదని అనుకోవడం కంటే.. పరిస్థితుల ప్రభావం ఎలా ఉందో మీరు అర్థం చేసుకోండి. ఈ హౌస్ మీద గౌరవం కనుక ఉండి ఉంటే.. 20 మందో, 30 మందో మంత్రులుంటే ఒకే ఒక్క మంత్రి వచ్చి ఇక్కడ కూర్చున్నారంటే ఈ పెద్దల సభకు వాళ్లు ఎంత విలువనిస్తున్నారో తెలుస్తోంది. పేపర్ వాళ్లు వ్రాయడం లేదని బాధ పడుతున్నారు తప్ప శాసన పరిషత్తుకు ప్రభుత్వం ఏమి ఇంపార్టెన్స్‌ను ఇస్తుంది? ఎం.ఎల్.సీలంటే విలువ లేకుండా పోయింది. మొన్న నేను ఎవరినో చూడటానికి ఒక ఆసుపత్రికి వెళ్లాను. డాక్టరు గారు ఎక్కడా అని అడిగితే ఎంఎల్‌సీని చూస్తున్నారని కాంపౌండర్ చెబితే ఎవరూ ఎంఎల్‌సీ అని అడిగాను. అప్పుడు అతను ఎంఎల్‌సీ అంటే మెడికో లీగల్ కేసు అని చెప్పాడు. అలా మనం అయిపోయాం. ఏదేమైనా, పేపర్లో రావాలంటే ముందు ప్రభుత్వం మీద ఏదో వ్యవహారం జరపాలి. అప్పుడే ఈ సభకు గుర్తింపు వస్తుంది.

డా. బచల పుల్లయ్య : (ఉపాధ్యాయ నియోజక వర్గం–కడప, అనంతపురం, కర్నూలు) అధ్యక్షా, ఈ రోజు సభలో ఉన్నటువంటి సభ్యులే కాకుండా, దీని మీద కొంత చర్చ

జరుగుతుందనే అభిప్రాయంతో గాలరీలో ఉన్న విలేకర్లు కూడా చాలా ఆసక్తిగా చూస్తున్నారు. ఉన్నటువంటి వాస్తవాలను వాస్తవంగా ప్రచురిస్తే చాలా సంతోషం. అయితే, ఒక్కొక్కసారి ఏమవుతుందంటే.. ఉన్నటువంటి అంశానికి తోడు కొద్దిగా మసాలా జోడించి వ్రాస్తారు. అయితే, అది క్షేత్ర స్థాయిలో జరుగుతుందా లేక పై స్థాయిలో జరుగుతుందా అనేది తెలియదు కాని కొన్నిసార్లు ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. దానికి చిన్న ఉదాహరణ నా స్వ విషయంలోనే జరిగింది. కడప జిల్లా ప్రొద్దుటూరులో నేను ఉంటాను. అక్కడ ఒక రోజు సాయంత్రం ఒక క్లబ్ మీద పోలీసుల దాడి జరిగింది. ఆ సమయానికి నేను వేరే చోట ఒక చిన్న పంచాయతీలో ఉంటే నాకు ఫోన్ వచ్చింది. అయ్యా, మన మిత్రుడు ఒకాయన క్లబ్‌లో ఉన్నారు. పోలీసులు దాడి చేసి తీసుకెళ్లారు. మీరు వస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. నేను కూడా ఆ క్లబ్‌లో మెంబరును కాబట్టి, మిత్రులందరూ ఉన్నారు కాబట్టి, హుటాహుటిన నేను క్లబ్ దగ్గరకు వెళ్లడం జరిగింది. నేను అక్కడకు వెళ్లిన రెండు, మూడు నిమిషాలకే టి.వీలో ప్రొద్దుటూరు క్లబ్ మీద పోలీసుల దాడి, పట్టుపడ్డ ఎం.ఎల్.సీ బచల పుల్లయ్య అని స్క్రోలింగ్ వస్తోంది. నేను అక్కడ ఉన్నది వాస్తవమే. నేను క్లబ్ దగ్గరకు వెళ్లింది వాస్తవమే. కాని, ఏదో మధ్యలో పోలీసులతో మాట్లాడాలని నేను పోతే పట్టుబడ్డ ఎంఎల్‌సీ బచల పుల్లయ్య అని అప్పుడే స్క్రోలింగ్ వస్తోంది. ఇంకొకటి, తమాషా ఏమిటంటే.. ఆ ఛానల్‌కు సంబంధించిన వ్యక్తి నాకు ఓల్డ్ స్టూడెంట్. నేను అతనిని పిలిపించి అడిగాను. పోలీసులు చెప్పారని అన్నాడు. అప్పుడు పోలీసు వాళ్లను అడిగాను. ఏమయ్యా.. మీరేమైనా మీడియాకు స్టేట్‌మెంట్ ఇచ్చారా అని అడిగాను. నేను పోలీసులకు పట్టుబడ్డానని ఈ విధంగా ఛానల్లో స్క్రోలింగ్ వస్తోంది. నాకు అప్పుడే ఫోన్లు వస్తున్నాయి. పట్టుబడ్డానని ఛానల్లో స్క్రోలింగ్ రావడంతోనే నేను పోలీసుల వాళ్లతో మాట్లాడదామా, ఛానల్ వాళ్లతో మాట్లాడదామా అని అనుకునే లోపునే నా సెల్ ఫోన్ బిజీ అయిపోయింది. మా మూడు జిల్లాల నుండి కూడా మీరు పట్టుబడ్డారంటా, ఏమీ సంగతి అని ఫోన్లు వస్తున్నాయి. మా ఓల్డ్ స్టూడెంట్ చెప్పడం ఏమిటంటే.. సార్, నేను మీరు అక్కడ ఉన్నారని చెప్పి వార్త పంపిస్తే దానికి పట్టుబడ్డ అనే పదాన్ని యాడ్ చేసినట్లున్నారు అని ఆ ఛానల్ వ్యక్తి చెప్పాడు. అప్పుడు మేము చెయ్యాలి?

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారూ.. బచల పుల్లయ్య, ఎంఎల్‌సీ అని అందరికి తెలుసు. ఆయన సీనియర్ లెక్చరర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్. ఆ జిల్లాలోనే కాక, మిగతా రాయలసీమలో వారి గురించి అందరికి బాగా తెలుసు. రాయలసీమ టీచర్స్ గ్యాడ్యుయేట్స్ నియోజకవర్గం నుండి గెలిచి వచ్చారని తెలుసు. మరి ఇంత సీనియర్ మెంబర్. అందరికి తెలిసిన పబ్లిక్ ఫిగర్ కదా వారు. వారు పట్టుబడ్డారని అన్నప్పుడు కనీసం వెరిఫికేషన్ లేకుండా వ్రాసారు చూడండి..

డా. బచల పుల్లయ్య : పట్టుబడ్డారని అంటేనే దాని అర్థం మారిపోతుంది.

మిస్టర్ ఛైర్మన్ :. వ్రాయక ముందు, ప్రింట్ కాకముందు కనీసం వెరిఫికేషన్ చేయాలి కదా. నేను కూడా.... 2000 వ సంవత్సరంలో అనుకుంటా. అప్పటికి ఇంకా ఎంఎల్‌సీని కాదు. ఒక కార్యక్రమానికి వెళుతూ సూర్యాపేట దగ్గర అడ్డగిస్తే తిరిగి వచ్చారని నా గురించి కూడా వ్రాసారు. I have given a complaint to the Press Council of India and that came before the Justice Sri Jayachandara Reddy. ఏమి జరిగిందంటే.. కనీసం వెరిఫికేషన్ చేసి వ్రాయాలి కదా, కనీసం నన్ను అడిగి ఉండవచ్చు కదా అని అంటే... Yes, You are a known person why they have published. They wanted explanation from the

Press. అప్పుడు వాళ్లు మేము appear అవుతామని వ్రాసి ఇచ్చారు కాని ఎవరూ హాజరు కాలేదు. తరువాత వాళ్లకు వార్నింగ్ ఇచ్చారు. దీని గురించి ఎందుకు చెబుతానంటే.. This was held by the Press Council of India. They are well known person, they have got telephone and also cell number. They can verify and go for printing of publication. వెరిఫికేషన్ చేయకుండానే వ్రాస్తున్నారు. మంత్రి గారు క్యాంపుకు వెళ్లి విజిట్ చేసినా కూడా, విజిట్ చేయకుండా వచ్చారని ఎవరో చెప్పారని వ్రాస్తే ఎలా? ముందు విజిట్ చేశారా? లేదా అని వెరిఫై చేసుకొని వ్రాయాలి కదా. Second part కూడా చెప్పాలి. The media is playing very crucial and effective role. They are also detecting certain crimes. కబ్జా అయిన భూముల విషయంలో కాని, అత్యాచారాల విషయంలో కాని, టీజింగ్ గురించి కాని వాళ్లు investigate చేసి సోషల్ క్రైమ్ ఎలా ఉంది అని investigate చేసి వ్రాస్తారు. అంతవరకు బాగానే జరుగుతోంది. That part is very good and they are exposed so many episodes. That came to the limelight of the day. That part should be appreciated. This House will appreciate that part played by the Social Mdia. We also don't ignore it. దానిని అప్రిషియేట్ చేస్తూ,దానిని కొనియాడుతూ, దానిని praise చేస్తూ, సోషల్ మీడియా చేసేటటువంటి pain we can’t underestimate. They have done a very good job. ప్రభుత్వం చేయలేనిది, Crime Investigation Department చేయలేనిది, వాళ్లు చేశారు కూడా. చేసి చూపించారు కూడా. కొన్ని కేసులలో వాళ్లు చెప్పిన తరువాతనే వెరిఫికేషన్ చేసి ఏ భూమి కబ్జా అయింది, ఏ భూమి కబ్జా కాలేదు, ఎక్కడ అత్యాచారం జరిగింది, ఎందుకు చెప్పలేదు. అటువంటి వాటిని కూడా చాలా బాగా చేశారు. They have also played a very positive and effective role. ఆ పార్ట్‌ను కూడా మేము అప్రిషియేట్ చేస్తూ, but coming to this part as far as the Members proceedings are concerned the suggestions of the people must go to the Members and the suggestions of the Members must also go to the people. ప్రభుత్వం కల్పించే సౌకర్యాల గురించి ప్రజల వద్దకు తీసుకెళ్లాలి. అప్రిషియేట్ చేసిన దానిని చెప్పాలి. Discard చేసింది చెప్పాలి. This part must be more vigilant, more effective and more concerned. దానిని ఇగ్నోర్ చేస్తున్నారని కొంచెం బాధగా ఉంది.

డా. బచల పుల్లయ్య : వచ్చిన అంశాన్ని confirm చేసుకొని వ్రాస్తే సంతోషం.

మిస్టర్ ఛైర్మన్ : వెరిఫికేషన్ లేదు. దానిని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య : ఇంకొక చిన్న అంశం.. నెల క్రితమే నేను నంద్యాల నుండి ప్రొద్దుటూరు వెళుతుంటే.. మా వాహనం ప్రమాదానికి గురైంది.

మిస్టర్ ఛైర్మన్ : అది ప్రెస్‌లో కూడా వచ్చింది. నేను అప్పుడు మిమ్ములను కాంటాక్ట్ కూడా చేశాను.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, జాతీయ రహదారి మీద 120 –130 కిలోమీటర్ల స్పీడ్‌లో వెళుతుంటారు. ఎవరన్నా మధ్యలో వస్తే అవుట్. అక్కడ ఒక అబ్బాయి త్రాగి వాహనానికి అడ్డు వస్తే, తగిలి, జరిగిందేదో జరిగిపోయింది. దైవాదీనమేమిటంటే.. ఆ వాహనంలో ఉన్న నాకు ఎటువంటి చిన్న దెబ్బ కూడా తగలలేదు. వెంటనే ఛానల్ స్క్రోలింగ్‌లో బచల పుల్లయ్య గారి వాహనం యాక్సిడెంట్, ఒక వ్యక్తి మృతి. స్వల్ప గాయాలతో బయట పడ్డ బచల పుల్లయ్య. నాకు ఒక చిన్న దెబ్బ కూడా తగల లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః ఆ వార్త విన్న వెంటనే నేను కాంటాక్ట్ చేస్తే నాకు ఏమీ తగల లేదని మీరు చెప్పారు.

డా. బచల పుల్లయ్య ః అధ్యక్షా, ఉన్న దానికి ఏదైనా మసాలా కలిపితే తప్పు చూడరనే అభిప్రాయానికి ఛానల్ వాళ్లు వచ్చారు.

ఉ. 10.50

ఈ మధ్య కాలంలో వివిధ ఛానల్స్ మధ్య రేటింగ్ పోటీ ఎక్కువైపోయింది. ఒకరిమీద ఒకరు పోటీతో మా ఛానల్‌లో వార్త ముందు రావాలి అనే ఉద్దేశంతో మసాలా కలపడంతో ఇవన్నీ జరుగుతున్నాయి. వాళ్లకు కూడా ఒకరకంగా మనం థాంక్స్ చెప్పవలసిందే. లేని పబ్లిసిటీ మాకు ఇస్తున్నారు. నాకైతే గాయమేమీ తగలలేదు. కానీ, టి.వి.లో స్క్రోలింగ్ వచ్చిన తరువాత విపరీతమైన ఫోన్ కాల్స్ వల్ల నాకు గాయమైంది. గాయాలైనాయట కదా ఎలా ఉన్నావు అంటూ విపరీతమైన ఫోన్లు వచ్చాయి నాకు. ఏదేమైనా, ఉన్నటువంటి అంశాన్ని ధృవీకరించుకుని వార్తలలో ఇస్తే బాగుంటుందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలన్నిటినీ నేను సంపూర్ణంగా నమ్ముతున్నాను. వాళ్ల వాదనను నేను సమర్థిస్తున్నాను. ముందు వీటన్నింటికీ సమాధానం చెప్పిన తరువాత సభ్యులు శ్రీ చంద్రశేఖర్ గారు అడిగినదానికి సమాధానమిస్తాను. సాధారణంగా శాసనమండలి శాసనసభ కంటే పెద్ద సభ, పెద్దల సభ. ప్రొటోకాల్ ప్రకారం కూడా శాసనమండలికి అత్యధిక గౌరవం ఇవ్వాలనేది రాష్ట్రప్రభుత్వ ఉద్దేశం. వివిధ సందర్భాలలో శిలాఫలకాలపై పేర్లు వ్రాసేటప్పుడు కూడా ముందు ఎమ్ఎల్.సిల పేర్ల తరువాతనే ఎమ్ఎల్ఏల పేర్లు ఉంటాయి. అధ్యక్షా, నేను మూడు సార్లు శాసనసభలో, ఒకసారి శాసనమండలిలో పనిచేశాను. అన్ని సంవత్సరాలు శాసనసభలో పొందని ఆనందం, సంతృప్తి, హాయి నాకు శాసనమండలిలో తమరి అధ్యక్షతన కలిగిందని సగర్వంగా మనవిచేస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

కారణమేమంటే, శాసనసభలో మాదిరిగా ఇక్కడ హాహాకారాలు ఉండవు, ఆర్భాటాలు, ఓవర్‌గా బిహేవ్ చేసేది ఉండదు. ఇక్కడ చాలా చక్కగా ప్రతిపక్ష సభ్యులు, అధికారపక్ష సభ్యులు పద్ధతి ప్రకారం ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఈ కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నందుకు అధ్యక్షులవారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. పేపర్లలో వచ్చే కథనాల విషయానికి వస్తే, గతంలో నేను శాసనమండలిలో ఉన్నప్పుడు మేము ధర్నాలు చేసే విషయాలు వంటివి కొన్ని బాగా వచ్చేవి. ఈ మధ్య కాలంలో నేను కూడా చాలా పత్రికలలో శాసనమండలి గురించిన వార్తలు రావడం లేదని గమనించాను. దీనికి ఇవి కారణాలు అనే ఉద్దేశం నాకు లేదు గానీ, బాగా గమనిస్తే, పాజిటివ్ విషయాలకు ఎక్కువ విలువనివ్వడం లేదు. నెగెటివ్ విషయాలకు లేదా సంచలనాత్మకమైన విషయాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. సభ్యులు తమ అనుభవాలు చెప్పారు కాబట్టి నాకు సంబంధించిన విషయం కూడా ఒకటి మనవి చేస్తాను. ఇంతకుముందు

నేను ప్రభుత్వ విప్‌గా ఉన్నప్పుడు కదిరిలో గర్ల్స్ హై స్కూల్‌లో దాదాపు 4వేలమంది చిన్నపిల్లలతో అంతా కలిసి చెట్లు నాటే కార్యక్రమం మొదలు పెట్టాము. అప్పట్లో చెట్లు నాటే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లోని పిల్లలు అందరూ దాదాపు 4వేలమందితో కలిసి 2002వ సంవత్సరంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాము. అదే రోజు సుమారు రూ.4కోట్ల ఖర్చుతో అక్కడ ఒక బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా జరుగుతున్నది. ఆ బ్రిడ్జ్ వల్ల ఆ చుట్టుపక్కల ఉన్న పది గ్రామాల ప్రజలకు 15 కి.మీ. దూరం తగ్గుతుంది. ఆరోజునే ఒక స్వచ్ఛంద సంస్థ వారు వచ్చి 250 ఇళ్లు కట్టి ఓపెనింగ్ చేస్తున్నారు. అక్కడ అంతకుముందు 30 ఇళ్లు కాలిపోతే స్వయంగా నేను ఆర్థిక సహాయం చేశాను. ప్రభుత్వం కూడా సహాయం చేసింది. ఇన్ని కార్యక్రమాలు ఆ రోజున జరుగుతున్నాయి. అప్పుడు నేను కారులో వెడుతుంటే, ఇద్దరు విద్యార్థులు వచ్చి చేయి అడ్డం పెట్టారు. మామూలుగా నేను చాలా ఫ్లెక్సిబుల్‌గా ఉంటాను కాబట్టి కారు ఆపి ఏం బాబు, ఏం కావాలని అడిగాను. వాళ్లు మాకు స్కాలర్‌షిప్స్ రావడం లేదు, ఒకసారి ఆఫీసరుకు ఫోన్ చేయండి సార్ అని అడిగితే, ఆ పక్కనే ఉన్న టెలిఫోన్ బూత్ నుండి నేను కమీషనరు గారికి ఫోన్ చేసి అయ్యా, మా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు, స్కాలర్‌షిప్స్ మంజూరు చేయమని అడిగితే అందుకు వారు 15 రోజులలో పంపిస్తామని చెప్పారు. మరునాడు పొద్దున నేను లేచి పేపరు చూస్తే, అందులో నాలుగువేల మంది విద్యార్థులు చేసిన చెట్లు నాటే కార్యక్రమమూ లేదు, ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి ప్రారంభోత్సవమూ లేదు, 30 ఇళ్లు కాలిపోతే స్వయంగా నేను చేసిన సహాయమూ లేదు, 250 ఇళ్లు కట్టించి ఇచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమ వివరాలూ లేవు. పేపర్లో పెద్ద హెడ్ లైన్స్‌లో ఏం వార్త వచ్చిందయ్యా అంటే– "విప్‌ని నిలదీసిన విద్యార్థులు". నాకు ఈ వార్త కనిపించింది. ఆ విద్యార్థులేదో కారుని ఆపి మాట్లాడారు అయిపోయింది. ఇన్ని ప్రజోపయోగకరమైన వార్తలను ఎలివేట్ చేయకుండా చిన్న కార్యక్రమాన్ని పేపర్లో ఎలివేట్ చేశారు.

MR. CHAIRMAN: That is the main painful part of the issue. The Press has to correct its attitude towards the approach of issues. సమాజంలో జరుగుతున్న మంచి కూడా రావాలి కదా! ఇటువంటివన్నీ అందరికీ తెలియకపోతే సమాజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది?

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ఏ కార్యక్రమాలనైతే ప్రజలకోసం చేస్తున్నామో, ఏ కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడతాయో, అవి ప్రజలకు చేరితే వారికి ఉపయోగముంటుంది. నిలదీశారా, నిలదీయలేదా అనేది ప్రజలకు ఉపయోగపడదు.

మిస్టర్ ఛైర్మన్ : నిలదీయడమనేది రాయొద్దని అనము. జరిగింది రాయాలి. అలాగే, అప్పుడు జరిగిన మిగిలిన విషయాలను కూడా రాయాలి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అది చాలా చిన్న ఇష్యూ. ఆరోజు నేను పేపర్లవాళ్లకు చెప్పాను. ఏదైనా నా మీద రాయండి. పల్లె రఘునాథరెడ్డి గురించి ఏం రాసినా అభ్యంతరం లేదు. ఒక విద్యాసంస్థ అధిపతిగా 3000మంది ఉద్యోగులు నా దగ్గర పనిచేస్తారు. సంస్థల గురించి వ్రాసేటప్పుడు మాత్రం rejoinder తీసుకోండి, వారి ఒపీనియన్ అడగమని చెప్పాను. పత్రికల వాళ్లకు ఈ సభ ద్వారా నేను ఇచ్చే సలహా ఏమంటే, ఏదైనా వ్యవస్థ మీద వ్రాసేటప్పుడు

తప్పకుండా rejoinder తీసుకోవాలి. కొన్ని పేపర్లు rejoinder తీసుకుంటున్నాయి. ఎవరైనా పెద్దమనిషి గురించి వ్రాసేటప్పుడు ఆయనతో మాట్లాడి చేస్తే బాగుంటుంది. వ్యవస్థ చాలా ముఖ్యమైనది. సంచలనాత్మకమైన కార్యక్రమాలు రావాలనేదానికంటే, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు రావాలనేదానిపై పాజిటివ్‌గా చేస్తే అందరికీ బాగుంటుంది. ఇంతకుముందు విషయం నాకు తెలియదు కానీ, ఈ రోజు జరిగిన చర్చ, సభ్యులు వ్యక్తం చేసిన ఆవేదన రేపు పత్రికలలో తప్పకుండా రావచ్చని నేను భావిస్తున్నాను. ఐ అండ్ పిఆర్ మంత్రిగా నేను చెప్పేదేమంటే మేనేజ్‌మెంట్స్‌కు లెటర్ పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. ఇక్కడ జరిగిన సారాంశాన్ని ఒకసారి ఛైర్మన్ గారు కూడా చెబితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

MR. CHAIRMAN: we will have a meeting with the Press people.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఇక్కడ జరిగే అర్థవంతమైన చర్చలకు ప్రాధాన్యతనివ్వాలి. ఇది పెద్దల సభ. ఎంతోమంది మేథావులు ఇక్కడ ఉన్నారు. మా శమంతకమణి అక్క ఏమీ అనుకోకపోతే, ఇక్కడ వార్తలు పేపర్లో రావాలంటే, అక్క కూడా రోజా మాదిరిగా ప్రవర్తిస్తే తప్పకుండా రేపు పేపర్లో వస్తుంది.

శ్రీమతి పమిడి శమంతకమణి : వద్దులే అధ్యక్షా, ఈ వయసులో నేను చేయలేను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, నెగెటివ్ విషయాలు రాకుండా, పాజిటివ్ అంశాలు పత్రికలలో రావడానికి ప్రయత్నం చేస్తాము. పత్రికలలో ఒక్కోసారి మంచి విషయాలను కూడా ఎలివేట్ చేస్తున్నారు. దానిని కాదనలేము. శాసనసభలో కంటే శాసనమండలిలో అర్థవంతమైన చర్చలు బాగా జరుగుతున్నాయి. నేను రెండు సభలలో ఉన్నాను కాబట్టి చెబుతున్నాను. సభ్యులు చెప్పిన అంశాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ప్రభుత్వం తరఫున తగిన ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. సభ్యులు శ్రీ చంద్రశేఖర్ గారు గేమింగ్ అండ్ యానిమేషన్ గురించి చెప్పారు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ప్రపంచ చరిత్రపటంలో హైదరాబాదుకు ప్రత్యేక స్థానం తెచ్చింది మాత్రం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. నేను తెలుగుదేశం పార్టీలో ఉన్నానని కాదు గానీ, వ్యక్తిగతంగా నేను 20 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ఆయనకు దగ్గరగా ఉన్నాను. He is encyclopedia, moving library. ఎలక్ట్రానిక్స్, ఐటి మీద ఆయనకున్న అనుభవం, అపారమైన పరిజ్ఞానం చాలామంది ఐటి కంపెనీ ఓనర్స్‌కి కూడా లేదు. ఇన్ని కంపెనీలు హైదరాబాదుకు రావడానికి ఆయనే కారణం. ఏదైనా ఐ.టి. కంపెనీ పెట్టాలంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఎడ్యుకేషన్ ఉండాలి, ఫైవ్‌స్టార్ హోటల్స్, ఇంటర్నేషనల్ ఎయిపోర్టులు ఉండాలి. అవన్నీ హైదరాబాదులో ఉన్నాయి. హైదరాబాదు నగరం లేకుండా ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఆంధ్రప్రదేశ్‌లో ఉండే 5 కోట్ల మంది ప్రజలు కలలో కూడా ఊహించలేదు. అంతమాత్రాన వేరే ప్రాంతాలను నిర్లక్ష్యం చేయాలనే ఆలోచన లేదు.

ఉ.11.00

అధ్యక్షా, అటువంటి చర్య మళ్లీ ఎక్కడా పునరావృతం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ఒక్కచోటనే కాకుండా అన్నిచోట్ల ఐ.టి. పరిశ్రమలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, తిరుపతి, అనంతపురం ప్రధాన కేంద్రాలుగా

ఐ.టి.ఐ.ఆర్.లు మరియు ఐ.టి.హబ్‌లను నెలకొల్పే ప్రయత్నం చేయడం జరుగుతోంది. అంతేగాక, ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో కూడా ఐ.టి.పార్కులను పెట్టాలనే ఆలోచనతో భూమిని కూడా సేకరించడం జరిగింది. విశాఖపట్నంలో పెందుర్తి మండలంలో 98 ఎకరాలు, ముంగబాక మండలంలో 2 చోట్ల 200 ఎకరాలు చొప్పున భూమిని తీసుకోవడం జరిగింది. అనంతపురం జిల్లాలో చిలమత్తూరు గ్రామంలో 100 ఎకరాలు, కప్పలమడుగు గ్రామంలో 100 ఎకరాల భూమిని తీసుకోవడం జరిగింది. చిత్తూరు జిల్లాలో పంగూరు గ్రామం, ఏర్పేడు మండలం, రామాపురం గ్రామం మరియు గంగాధర, నెల్లూరు జిల్లాలో కూడా భూమిని సేకరించడం జరిగింది. తమరి జిల్లా అయిన కర్నూలు జిల్లాలో ఓర్వకల్లులో చాలా ఎక్కువ స్థలం ఉంది. అక్కడ 100 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. నెల్లూరులోని తడ గ్రామంలో కూడా భూమిని సేకరించడం జరిగింది. అదేవిధంగా, ఒకచోట మాత్రమే కాకుండా విజయవాడ, గుంటూరు, నెల్లూరు మరియు ఇతర ప్రాంతాలలో కూడా భూమిని తీసుకుంటున్నాము. విశాఖపట్నంలో అయితే వీటన్నింటికంటే ఎక్కువ ఫీజిబులిటీ ఉంది. కంపెనీలు ఇంతకుముందు నుంచే అక్కడ ఉన్నాయి. అక్కడ ప్రస్తుతం సుమారు 10,500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు కాబట్టి ఎక్కువ మంది విశాఖపట్నం కోసం అడుగుతున్నారు. మిగిలిన ప్రాంతాలకు కూడా బెంగుళూరు దగ్గరగా ఉంది కాబట్టి అనంతపురం గురించి అడుగుతున్నాము. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ వల్ల విద్య మరియు ఉద్యోగాలకు కొంత ఇబ్బంది వచ్చిన మాట వాస్తవమే అయినప్పటికీ అన్ని కార్యక్రమాలను పూర్తిచేస్తాము.

నా సొంత జిల్లా అయిన అనంతపురం జిల్లాపై అభిమానాన్ని చూపించిన గౌరవసభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖరరావుగారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఐ.టి.ఐ.ఆర్. రీజియన్ మాత్రమే కాక ఎన్ని వీలైతే అన్ని సంస్థలను అక్కడకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాము. కస్టమ్స్ మరియు ఎక్సైజ్, బి.ఇ.ఎల్. సంస్థ, సంతూర్ ఫ్యాక్టరీ మరియు ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ సంస్థలు కూడా అక్కడకు వస్తున్నాయి. సాధ్యమైనంతవరకు అనంతపురం జిల్లా ఎడారి ప్రాంతం కాబట్టి దానిని అభివృద్ధిచేసే ప్రయత్నం ఆవైపు నుంచి చేస్తున్నాము. ఈ అవకాశం నాకిచ్చినందుకు తమరికి కృతజ్ఞతలను తెలియజేస్తూ, సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, బిజినెస్‌కు సంబంధించి గేమింగ్ మరియు యానిమేషన్ సబ్జెక్టుకు ఐ.టి.సెక్టార్‌లో మంచి భవిష్యత్తు ఉంది. రాబోయే నాలుగైదు సంవత్సరాలలో ఈ ప్రోగ్రామింగ్ లాంటివన్నీ కనుమరుగవుతాయి. భవిష్యత్తులో మనుషులు చేసే పనులన్నీ కంప్యూటర్లు చేయబోతున్నాయి. నేను మనవి చేసేదేమిటంటే, ఇంతకుముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైంటిఫిక్ స్టడీ జరిగింది. ఆ స్టడీ ప్రకారం రాబోయే పీరియడ్‌లో రూ. 20 వేలకోట్లకు చెందిన బిజినెస్ గేమింగ్ మరియు యానిమేషన్‌కు సంబంధించి ఉన్నది. ప్రపంచంలో ఎక్కడా ఎస్టాబ్లిష్డ్ సిస్టమ్స్ లేవు. కాబట్టి అప్పట్లో హైదరాబాదులో కొంత భూమిని కూడా కేటాయించడం జరిగింది. ప్రస్తుతం అది వివాదాల్లో ఉంది. దీనిని అడ్వాంటేజిగా తీసుకుని మన ప్రభుత్వం అది emerging trend కాబట్టి అన్ని వ్యాపారాలు, సినిమా, ఆర్ట్, మొదలైనవన్నీ భవిష్యత్తులో గేమింగ్ మరియు యానిమేషన్‌పై ఆధారపడతాయి. దీనికోసం ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి, ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలి, ప్రత్యేకమైన కాంప్లెక్సు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటుచేయాలి. దానికి బడ్జెట్‌ను కేటాయించాలి. అవసరమైతే కేంద్రప్రభుత్వం వద్ద నుంచి సాయం తీసుకునైనా సరే అనంతపురం జిల్లాను అభివృద్ధిచేయాలి. అనంతపురం జిల్లా

బెంగుళూరుకు అతి సమీపంలోనే ఉన్నది. ఎయిర్‌పోర్టు, విద్యాసంస్థలు, విశాలమైన స్థలం కూడా అక్కడ అందుబాటులో ఉంది. లేపాక్షి వద్ద స్థలం కూడా మిగిలి ఉంది. లేపాక్షి ప్రాంతం నుంచి అనంతపురంకు కేవలం ఒక గంట ప్రయాణం మాత్రమే ఉంటుంది.

శ్రీమతి టి.రత్నాబాయి: (నామినేటెడ్) అధ్యక్షా, అన్ని జిల్లాల అభివృద్ధికి సంబంధించి మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. కానీ, గిరిజన ప్రాంతాలలో ఐ.టి.రంగం చాలా వెనుకబడి ఉన్న సంగతి మీ అందరికీ తెలుసు. కనీసం సెల్‌ఫోన్‌లు కూడా కనెక్ట్ కానటువంటి ఏరియాలు చాలా ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో మీరు చేసే కృషిని దయచేసి తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ చంద్రశేఖరరావు గారికి దీనిపై నాలెడ్జ్ బాగా ఉంది. చాలా సంతోషం. గేమింగ్ మరియు యానిమేషన్‌పై ఇదివరకే 'సెవెన్ సీస్ ఎంటర్‌టైన్‌మెంట్' అని విజయవాడలో మంజూరు చేయడం జరిగింది. ఇంకా అక్కడ స్థలం సేకరించిన తర్వాత ఈ గేమింగ్ మరియు యానిమేషన్ ఎక్కడెక్కడ పెట్టవచ్చో దానిని విస్తృతపరుస్తామని గౌరవసభ్యులకు తమరిద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ఐ.టి.రంగాన్ని అభివృద్ధి చేయాలని గౌరవసభ్యురాలు చెప్పారు. పెద్ద పెద్ద కంపెనీలు రావాలన్నా లేదా చిన్న చిన్న కంపెనీలు రావాలన్నా ఐ.టి. సంస్థలు కొన్ని పారామీటర్లు చూసుకుంటాయి. జిల్లా ప్రధానకేంద్రంలో అవి రావడమే గగనమయ్యే కాలంలో మారుమూల ప్రాంతాల్లో కంపెనీలు రావడం కష్టమవుతుంది. అయినప్పటికీ, ఈరాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఒక ఇ-లిటరేట్‌ను తయారుచేయాలని, ప్రతి ఒక ఇంటి నుంచి ఒక వ్యక్తికి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై పరిజ్ఞానం పెంచడం కోసం మేము ఆలోచన చేస్తున్నాము. మరో 2 సంవత్సరాలలో గిరిజన ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్క ఇంటికి, ప్రతి ఒక్క మహిళకు కూడా ఐపాడ్ ద్వారా తన చాకచక్యాన్ని ప్రదర్శించే అవకాశం ఈ ప్రభుత్వం ఇవ్వబోతుందని తమరిద్వారా నేను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నలాజికల్ హబ్, సన్‌రైజ్ స్టేట్ ఆఫ్ ఇండియాగా మారబోతోంది. కాబట్టి టెక్నాలజీ పరంగా గ్రామ, గ్రామానికి, ఇంటింటికీ 4G టెక్నాలజీ రాబోతోంది. ఐపాడ్స్ కూడా వస్తున్నాయి. గతంలో కంప్యూటర్లు కూడు పెడతాయా అని చెప్పిన రోజులు కూడా ఉన్నాయి. అవి పోయి కంపెనీలే ముఖ్యమనే కాలం ఇప్పుడు వచ్చింది. అప్పుడు మొబైల్ ఫోన్లు అందుబాటులో ఉండేవి కావు. ఈనాడు ప్రతి సామాన్యుడి చేతిలో సెల్‌ఫోన్ మరియు ఐపాడ్‌లున్నాయి. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని గౌరవ సభ్యురాలు గారు చెప్పినట్లు గిరిజన ప్రాంతాలకు కూడా extend చేసి వారిని కూడా సంపూర్ణ ప్రజ్ఞావంతులను చేసే ప్రయత్నాన్ని తప్పకుండా మా ప్రభుత్వం చేస్తుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## **WELFARE SCHEMES TO MUSLIMS**

Question No. 7897 (99)
Sri Mohammed Jani, M.L.C.,

Will the Minister for Information & Public Relations & Minorities Welfare & Empowerment be pleased to state:

a) Whether Dukhan-Makan and Roshini schemes are being implemented for the welfare of Muslim Minorities in the State; and

b) If so, the details of the Budget allotment and the progress of the schemes along with modalities thereon?

Hon'ble Minister for Information & Public Relations & Minorities Welfare & Empowerment (Dr. PALLE RAGHUNATHA REDDY):

a) Yes Sir, Dukan-Makan, Roshini Schemes will be implemented from this financial year.

b) The Government have allotted Rs.60.00 crores to A.P. State Minorities Finance Corporation Ltd., and these schemes will be implemented with these funds.

శ్రీ మహ్మద్ జాని: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, నా ప్రశ్న ఏమిటంటే, దుకాన్-మకాన్, రోషినీ పథకాలకు ఈ సంవత్సరం బడ్జెట్‌ను ఎందుకు కేటాయించలేదు అని అడిగాను. రెండవ ప్రశ్న ఈ పథకాలకు సంబంధించిన లక్ష్యాలు, విధానాల గురించి తెలియజేయాలని నేను అడిగాను. ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సంక్షేమ కార్పోరేషన్ ఏమి చేస్తుంది? తెలంగాణ మైనారిటీ సంక్షేమ కార్పోరేషన్ ఇక్కడున్న మైనారిటీలకు నిధులను కేటాయించడం జరుగుతోంది. కానీ, మన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మైనారిటీలకు నిధులను ఎందుకు కేటాయించడం లేదు. ఈ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు, పెద్దలు శ్రీ మహ్మద్ జాని గారు దుకాన్-మకాన్, రోషినీ పథకాల గురించి మాట్లాడడం జరిగింది. ఈరాష్ట్రంలో ఉండే 50 లక్షలకు పైగా ఉన్న మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ ఉంది. గతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తత్కాల్, రోషినీ, దుకాన్- మకాన్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అప్పట్లో జరిగింది నాకు బాగా గుర్తుంది, 7,500 మసీదులను మరమ్మత్తులు చేయడమే కాకుండా ఈద్గాలు గానీ, దర్గాలుగానీ, కాంపౌండ్ వాల్స్‌గానీ, టాయిలెట్స్‌కు గానీ అధిక ప్రాధాన్యతనివ్వడం జరిగింది. 1999 వ సంవత్సరం నుంచి 2002 వ సంవత్సరం వరకూ ఈ పథకం అమలులో ఉంది. తత్కాల్, ఆదరణ, స్మాల్ లోన్లు, దుకాన్-మకాన్ మరియు ఆరోగ్య శిబిరాలు కూడా రోషినీ పథకంలో ఒక ప్యాకేజిగా ఉండేవి. 1999 – 2000 సంవత్సరంలో స్మాల్ డైరక్టు లోన్లు దాదాపు 9,931 మందికి ఇవ్వడం జరిగింది. అందుకోసం ప్రభుత్వం రూ. 6.46 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. తత్కాల్ పథకాన్ని అయితే దాదాపు 3,859 మందికి అమలుచేసి రూ. 2,04,34,000 లు ఖర్చు చేయడం జరిగింది. ఆదరణ పథకాన్ని కోసం 3,026 మందికి అమలుచేసి రూ. 39.55 కోట్లు ఇవ్వడం జరిగింది.

ఉ. 11.10

ఈవిధంగా అప్పట్లో కొంతవరకూ చేశారు. కానీ 2002వ సంవత్సరం తరువాత ఇది ఆగిపోయింది. కానీ ఎటువంటి పరిస్థితులలోనూ దీనిని అమలుచేయాలనే ఆలోచనతో ఉన్నాము. ఎన్నికల హామీలో కూడా దీనిగురించి పొందుపరిచాము. మహ్మద్ జానీగారు చాలామంచి ప్రశ్న అడుగుతూ, మేము దానిగురించి ఏమీ పట్టించుకోవడంలేదని అన్నారు. అయితే రాష్ట్రం విడిపోవడమనేది ప్రధాన కారణమైంది. అవిభాజ్య రాష్ట్రంలో మనకున్న పదకొండు సంస్థలలో సచివాలయం, కమీషనరేట్ రెండూపోగా, మిగిలిన తొమ్మిది సంస్థలలో ఏడు సంస్థలు మాత్రం 10వ షెడ్యూల్‌లో ఉన్నాయి, ఈ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ 9వ షెడ్యూల్‌లో ఉంది. కేంద్రప్రభుత్వంచేసే తాత్సారంవల్ల ఈ 9, 10షెడ్యూల్స్‌కు ఇబ్బంది వచ్చింది. అదేవిధంగా పరిపాలనాపరమైన ఇబ్బందులొచ్చాయి. ఏ సిబ్బంది ఎక్కడ ఉంటారు? రెండు రాష్ట్రాలలోని కమీషనర్, సి.ఇ.ఓ లాంటివి తేలకపోవడం వల్ల కూడా ఇబ్బంది వచ్చింది. 9, 10 షెడ్యూల్స్ ఇంకా విభజన కాకపోయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం నుంచి పకడ్బందీగా అమలుచేస్తామనిచెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

మొదటి ప్రాధాన్యతలో తత్కాల్‌ను అమలుచేస్తాం. తత్కాల్ అంటే వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, వికలాంగులు, victims of any atrocities ఉంటారో అటువంటి వారికి సహాయం చేసే ఉద్దేశంతో తత్కాల్ అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. గతంలో రూ.10,000లు ఉండే ఈ పథకాన్ని ఇప్పుడు రూ.20,000లు చేశాం. దీంట్లో సబ్సిడీ కింద రూ.15,000లు బ్యాంకు రుణం ద్వారా రూ.4,000లు కాగా, మిగిలినది కేవలం రూ.1,000లు లబ్ధిదారులు కట్టాల్సి ఉంటుంది. ఇది చాలామంచి పథకం. తత్కాల్ పథకాన్ని 2000మంది లబ్ధిదారులు ఉపయోగించు కుంటున్నారు. దీనికోసం రూ.3కోట్లు ఖర్చు పెడ్తున్నాం.

రెండవది ఆదరణ పథకం. ఈ ఆదరణ పథకంలో గతంలో రూ.15,000 ఉంటే ఇప్పుడు రూ.25,000 చేశాము. ఈ ఆదరణ పథకంలో 9823మందికి ఇస్తున్నాము. దీని కోసం రూ.10.50కోట్లు ఖర్చు పెడ్తున్నాం.

అదేవిధంగా, చిన్న ఋణాల విషయానికివస్తే, గతంలో రూ.10,000లు ఉన్నదానిని ఇప్పుడు రూ.20,000లు చేస్తున్నాం. దీంట్లో రూ.15,000లు సబ్సిడీగా ఇస్తున్నాం. రూ.4,000లు వరకు బ్యాంకు ఋణంద్వారా అందచేస్తే, లబ్ధిదారుడు కేవలం రూ.1,000లు మాత్రమే కట్టాల్సి ఉంటుంది. ఈ చిన్న ఋణాలను 6000మంది లబ్ధిదారులు ఉపయోగించుకుంటున్నారు. దీనికి రూ.9కోట్లు ఖర్చుపెడుతున్నాం.

అలాగే, గృహనిర్మాణ విషయానికి వస్తే ముస్లింలకు దుకాన్, మకాన్ పథకం చాలా ముఖ్యమైనది. గతంలో ఇల్లు కట్టుకోవడం కోసం రూ.40,000లు అందచేసేవారు. అయితే వారు పేద మైనార్టీలు. దుకాన్, మకాన్‌గా మనం అందించే రూ.40,000లతో ఇల్లు కట్టుకోవడం వారికి కష్టమవుతుందనే ఉద్దేశంతో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో రూ.70,000లు, పట్టణ ప్రాంతంలో రూ.80,000లుగా పెంచడం జరిగింది. గతంలో వర్కింగ్ కేపిటల్ రూ.15,000లు ఇస్తే ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో రూ.50,000లు, పట్టణ ప్రాంతాల్లో రూ.50,000లు

ఇస్తున్నాం. అంటే గతంలో రూ.55,000లు మాత్రమే ఇంటి నిర్మాణానికి వర్కింగ్ కేపిటల్‌గా ఇచ్చేవాళ్ళము. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,20,000లు, పట్టణ ప్రాంతాల్లో రూ.1,30,000లు ఇస్తున్నాము. దీంట్లోకూడా సబ్సిడీపార్ట్ గ్రామీణ ప్రాంతాల్లో రూ.72,500 ఇస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో రూ.91,000లు ఇస్తున్నాం. గృహనిర్మాణ సంస్థ నుండి సబ్సిడీగా గ్రామీణ ప్రాంతాల్లో రూ.20,500లు, పట్టణ ప్రాంతాల్లో రూ.9,000లు ఇస్తున్నాం. అయితే లబ్ధిదారుల వాటాగా రూ.1,20,000లకు రూ.2,000లు, రూ.1,30,000లకు రూ.5,000లు మాత్రమే ఉంటుంది.

బ్యాంక్ ఋణాలన్నీ కలిపి ఈ దుకాన్, మకాన్ పథకాన్ని అమలుపరచాలని అనుకున్నాం. ఎందుకంటే, రాష్ట్రంలో ఉండే పేదవర్గమైన ముస్లిం మైనారిటీలు ఇబ్బందుల్లో ఉన్నారు. కాబట్టి తిరిగి ఈ ప్యాకేజీ ఇచ్చి తత్కాల్, దుకాన్ మకాన్, స్మాల్ లోన్స్, ఆదరణ, హెల్త్‌క్యాంప్‌వంటి కార్యక్రమాలను నిర్వహించి దారిద్ర్యరేఖకు కింద ఉండే ముస్లింలందర్నీ పైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ప్రప్రథమంగా దీనికొరకు రూ.61 కోట్లు పెడ్తున్నాము. ఇది చిన్న అమౌంట్ కూడా కాదు. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ని ఆర్థిక ఇబ్బందులు, కష్టాలున్నా మన రెవెన్యూ రూ.45000కోట్లు. సిబ్బంది జీతాలకే రూ.42,500కోట్లు ఖర్చుచేస్తున్నాం. అయితే ఎప్పుడూ కూడా నా అంచనా ప్రకారం జీతాలు 60శాతం కంటే ఎక్కువ ఉండకూడదు. కానీ విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో 95 శాతం జీతాలున్నాయి. అభివృద్ధికి కానీ, సంక్షేమానికి కానీ ఇన్ని ఇబ్బందులు పడ్తున్నాము. అయినప్పటికీకూడా ముస్లిం మైనారిటీ అభివృద్ధి, సంక్షేమంపట్ల చిత్తశుద్ధితో ఉంటాం. ఎన్నికలలో ఏ విధంగా చెప్పినామో ఈ రోష్నీ కార్యక్రమాన్ని తు.చ తప్పకుండా అమలుచేస్తాం. దానికి కొన్ని ప్రణాళికలు వేశాం. ఇక్బాల్‌గారిని కమీషనర్‌గా, కార్యదర్శిగా చేశాం. ఆయనకూడా కష్టపడ్తున్నారు. వెంట వెంటనే తప్పకుండా చేస్తామని చెప్తున్నాం.

శ్రీ మహ్మద్ జానీ : రాష్ట్ర విభజన జరిగింది కాబట్టి ముందు హజ్ కమిటీని వేరుచేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణప్రాంత ప్రజలు కూడా మక్కాకు వెళ్ళాలంటే హైదరాబాద్‌కు వచ్చి దరఖాస్తు ఇస్తారు. నిన్నో, మొన్నో డ్రాకూడా జరిగింది. మంత్రిగారు కూడా హాజరై ఉంటారు. హజ్ కమిటీని వేరుచేస్తే ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లింలందరికీ ఉపయోగంగాను, లాభంగాను ఉంటుంది. అదే విధంగా వక్ఫ్‌బోర్డు గురించి కూడా మంత్రిగారిని తెలియజేయమని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు. సంక్షేమానికి సంబంధించి వారు చెప్పినటువంటి విషయాలు బాగున్నాయి. కానీ సాధికారతకు సంబంధించిన విషయాలలో మాత్రం వారు సమాధానం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో నేను వారిని కోరేదేమిటంటే ముస్లిం మైనారిటీలయొక్క ల్యాండ్ హోల్డింగ్స్ ఎట్లా ఉన్నాయి? వాటిలో వారియొక్క వాటా ఏమిటి? సచార్ కమిటీ రెకమండేషన్స్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటీసులోకి తీసుకుని ఆ వైపుగా వేస్తున్న అడుగులేమిటి? అలాగే వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్తులన్నీ విపరీతంగా ఆక్రమణలో ఉన్నటువంటి నేపథ్యంలో వాటిని ఆ ఆక్రమణలనుంచి బయటికి తీసకువచ్చే దానికి ప్రభుత్వం దగ్గరున్న కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

అలాగే మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగాలకల్పనలో మైనారిటీలయొక్క షేర్ ప్రకారం వారి జనాభా ప్రాతిపదికన తీసుకుంటే చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో దానిని బ్యాలన్స్ చేసేదానికోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి.

ఆఖరుగా, మైనారిటీలంటే క్రిస్టియన్ మైనారిటీలు కూడా ఉన్నారు. క్రిస్టియన్ మైనారిటీలను దళితులుగా నిర్ధారించి, దళితులకు ఇచ్చే రిజర్వేషన్స్, కేటాయింపులు అన్నీ కూడా వీరికి కూడా కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వమేదైనా నిర్ణయం తీసుకుని అమలుచేస్తుందా? అలాచేస్తే ఎప్పుడు చేస్తారనే విషయాలుకూడా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, క్రైస్తవులుకూడా మైనారిటీల కిందకు వస్తారు. ఇన్ని పథకాలు ముస్లింలకొరకు ఇచ్చినప్పుడు క్రైస్తవులకోసం ఏమైనా పథకాలు పెడతారా? అలాగే, క్రైస్తవులయొక్క కోట్ల విలువైన మిషనరీ ఆస్తులన్నీ కబ్జాలకు గురయ్యాయి. అనంతపురంలో కూడా కబ్జాలు జరిగాయి. ఈ విషయం మంత్రిగారికి బాగా తెలుసు.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అనంతపురంలోనే ఎక్కువ జరిగాయి.

శ్రీమతి పమిడి శమంతకమణి : మొన్ననే గుత్తిలోని క్రైస్తవులుకూడా వచ్చి మంత్రిగారిని కలిశారు. కాబట్టి వారి ఆస్తులు కాపాడడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదీ తెలియజేయమని మీద్వారా మంత్రిగారిని కోరుగుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, హజ్‌గురించి పెద్దలు మహ్మద్‌జానీగారు మాట్లాడారు. ముస్లిం మైనారిటీలకు మతసంబంధమైన 1.కల్మా, 2.రోజా, 3.నమాజ్, 4.జకాత్, 5. ప్రతిమనిషీ మక్కాకు పోవాలనీ, హజ్‌యాత్ర చేయాలని ఇలా అయిదు రకాల కేరెక్టర్స్ ఉంటాయి.

శ్రీ సింగం బసవపున్నయ్యః ఇవన్నీ మీకెట్లా తెలుసు? మీరు ముస్లింకాదు కదా.

డా. పల్లె రఘునాథరెడ్డిః మైనారిటీ మంత్రిని సార్. మొట్టమొదటిసారిగా ముస్లిం మైనారిటీకి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఒక హిందువుకు ఇచ్చినందుకు ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రిగారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముస్లిం మైనారిటీలకు న్యాయం చేయాలనే ఆలోచనతో వాళ్ళు ఆలోచించినదానికంటే కూడా బాగా ఆలోచించి ఈ పనిచేస్తున్నాను. పోయిన సంవత్సరం హజ్‌యాత్రకు 1810మందిని పంపించాము. ఈ సంవత్సరం నిన్నే డ్రా తీశాము. 3840 దరఖాస్తులు వచ్చాయి. 2245 సీట్లు ఉన్నాయి. ఎవరైతే 70 సంవత్సరాలు పైబడినవారు దరఖాస్తు చేసి ఉంటారో, మూడుసార్లకన్నా ఎక్కువగా దరఖాస్తు చేసి ఉంటారో అటువంటివాళ్ళకి రిజర్వేషన్స్ 222మందికి ఇచ్చేసాము. మిగిలిన 2023మందికి డ్రా తీశాము.

ఉ. 11.20

అల్లా ఎవరికి ఆజ్ఞ ఇస్తే వారికి లాటరీ తగులుతుంది. గత సంవత్సరం మక్కాకు వెళ్ళిన వాళ్ళందరూ చాలా సురక్షితంగా వచ్చారు. బెంగుళూరు నుంచి కొద్దిమందిని, హైదరాబాద్‌నుంచి కొద్దిమందిని పంపించాము. ఇక విభజన చేసుకుని మాపాట్లు మేము పడుతున్నాం. ఈసారి కూడా 2245మందిని పంపిస్తున్నాము. వచ్చే సంవత్సరంలో ఇంకా ఎక్కువమందిని పంపించడానికి తప్పకుండా ప్రయత్నంచేస్తాం. హజ్ భవనాన్ని ఒకదానిని కట్టించుకోవడమే కాకుండా హజ్‌యాత్రకు పూర్తిగా న్యాయం చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీని విభజనకు సంబంధించిన అంశం పదవ షెడ్యూల్‌లో ఉంది. ఆటోమేటిక్‌గా మేము ఉత్తర్వులిచ్చాము. తొందర్లోనే విభజన చేసి ఎక్కడికైనా తరలించి తప్పకుండా న్యాయం చేస్తాం.

చంద్రశేఖర్ రావు గారు వక్ఫ్‌భూముల గురించి మాట్లాడారు. నాకు అన్నింటికంటే ఆశ్చర్యమేమంటే ఈ ముస్లిం మైనారిటీకి చాలా ఎక్కువ ఆస్తులున్నాయి. అట్లాంటి, ఇట్లాంటి ఆస్తులుకావు. అంతమంచి ఆస్తులు. విజయవాడలోకానీ, గుంటూరులోకానీ అయితే ఒక్కో ఎకరా దాదాపు ఐదుకోట్లు, పదికోట్లు, ఇరవైకోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులున్నాయి. మొత్తం ఈ రాష్ట్రంలో ముస్లిం ఆస్తుల వివరాలు అందనివీ, లెక్కలు వేయకుండా ఉన్నవి ఇంకా ఉంటాయేమో తెలియదుకానీ, మా లెక్కల ప్రకారం 65,770.63 ఎకరాలు వీరికి ఉన్నాయి. వాటి వివరాలు తెలియజేస్తున్నాము.

కర్నూలు జిల్లాలో 22,599 ఎకరాలు మొత్తం వక్ఫ్ భూములలో 1/3వరకు ఇక్కడే ఉన్నాయి. పూర్వకాలంలో అక్కడ మంచి నవాబులు ఉన్నట్లున్నారు, అనంతపూర్ జిల్లాలో 10,339ఎకరాలు, చిత్తూరుజిల్లాలో 6670ఎకరాలు, కడపజిల్లాలో 960ఎకరాలు, శ్రీకాకుళంలో 1671ఎకరాలు, విజయనగరంజిల్లాలో చాలా తక్కువగా 10.34ఎకరాలు, విశాఖపట్నంజిల్లాలో 7800ఎకరాలు, తూర్పుగోదావరిజిల్లాలో 1810ఎకరాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 971ఎకరాలు, కృష్ణాజిల్లాలో 2663.56, గుంటూరుజిల్లాలో 3678.50, ప్రకాశంజిల్లాలో 4321.52, నెల్లూరుజిల్లాలో 1279.50ఎకరాలు వారికి ఉన్నాయి.

అంటే మొత్తం 65,770 ఎకరాలుంటే under Inam Abolition Act, resume of lands is 16,750 acres. Similarly, Lands acquired by various departments is 4,408 acres, under allegation is 203 acres, Walkf lands in Court cases is 1969 acres. అయితే ఈ భూములలో 13,874 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. ఇవన్నీ కలిపితే మొత్తం ఆక్రమణలకు గురైంది 36,205 ఎకరాలు. మేము వచ్చిన తరువాత అందులో వెనక్కు తీసుకున్నవి ఇంతవరకూ 3,924 ఎకరాలు. ఇవి ఒక వ్యక్తికి సంబంధించిన ఆస్తులుకావు. ఒక వ్యవస్థకు, అల్లాకు సంబంధించినటు వంటి ఆస్తులు. ఈ విధంగా దుర్వినియోగం చేస్తోంటే ఏ ప్రభుత్వం కూడా ఊరుకోకూడదు. అది అధర్మమవుతుంది. అందుకే జీ.ఓ నెం.80ని విడుదలచేశాము. జిల్లా కలెక్టర్‌ను అధ్యక్షునిగా, ఎస్.పిని మెంబర్‌గా, డి.ఆర్.ఓను కన్వీనర్‌గా చేసి ఒక కమిటీ వేశాము.

ఏ ఒక్క సెంటుకూడా ఈ వ్యవస్థకు సంబంధించిన ఆస్తులు దుర్వినియోగం కాకూడదు. ఆక్రమణలకు గురైతే ఏవిధమైన ఆక్రమణలు జరిగాయి? ఆ ఆక్రమణలయొక్క విధానంచెప్పి ఏ విధంగా తిరిగి తీసుకోవాలో న్యాయ నిపుణుల సలహాలు, శాఖపరమైన

అభిప్రాయాలు తీసుకుంటూ వెంటబడుతున్నాము. ఒక్క సెంటు కూడా వృథాగా పోనివ్వను. దీనిపై తప్పకుండా నాకు నమ్మకము, విశ్వాసము ఉంది. ఒకవేళ ప్రభుత్వంకానీ తీసుకుని ఉంటే పరిహారం ఇవ్వాలి. ఎందుకంటే వక్ఫ్ ఆస్తులు ఎవరూ తీసుకోవడానికి అవకాశంలేదు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుంది. ఒక్క సెంటుకూడా పక్కకు పోనివ్వం. అదే సమయంలో చాలామంది జిల్లా కలెక్టర్లకు కూడా చెప్పాం. ఎటువంటి పరిస్థితుల్లోనూ దీనికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి. మీరు కూర్చుని సమీక్షచేసి ఆక్రమణ జరిగినవాటినన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకోమని చెప్పాం.

ఇన్నివేల ఎకరాల భూములు, దర్గాలు, మశీదులున్నాయి. అలాగే ఆదాయముంది. దీనినికానీ ప్రాముఖ్యత కలిగిన ఆస్తులకింద షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టడం, లేకపోతే షాదీఖానా కట్టడం, కొద్దిగా కమర్షియల్‌గాచేసి అద్దెలకు ఇస్తే, ఈ వక్ఫ్‌బోర్డు ఆదాయంతోనే మైనారిటీ సంక్షేమం కాపాడడానికే కాకుండా ఇంకా ఇతర కార్యక్రమాలు చేసుకునేదానికి కూడా అవకాశముంటుంది. కాబట్టి ఈ విధంగా ముస్లిం మైనారిటీ ఆస్తుల్ని కాపాడడానికి రిమైండర్స్ ఇచ్చాం. ఎటువంటి పరిస్థితుల్లో కూడా అవి పోకుండా ప్రయత్నం చేస్తాం. దానిని నిలబెట్టి తీరుతాం.

అన్నింటినీ ఒక పద్ధతి ప్రకారం ముస్లిం మైనారిటీ ఆస్తులు ఒక్కటి కూడా వృథా కాకుండా చేసి, వాటి నుంచి వచ్చే ఆదాయంతోనే వారి సంక్షేమానికి పాటుపడతాం. ఆ చుట్టపక్కల దర్గాలు కూడా ఉన్నాయి. దర్గాలలో ఇన్ని లక్షల రూపాయల ఆదాయం వచ్చినా ఎక్కడకు పోతోందో అర్థంకావడంలేదు. ఈ ఆదాయాన్ని కూడా తీసుకుని ఎంతో మంది మైనారిటీలకు సహాయం చేయడం కానీ, ఈ పథకాలను ఉపయోగించడంకానీ, లేకపోతే టాయిలెట్స్, ప్రహరీగోడ కట్టడంకానీ చేయవచ్చు. అంటే దీనిమీద దృష్టి కేంద్రీకరించడంతోపాటు మశీదులో ఉన్నవాళ్ళు సహకరిస్తే తప్పకుండా ఈ ఆస్తులన్నింటినీ తిరిగి తీసుకుని వాళ్ళ సంక్షేమానికి ఏ విధంగా పాటుపడచ్చో ఆ విధంగా చేస్తాము. ఒకవేళ ఆక్రమణలకు గురైె ఉంటే వాళ్ళకి తప్పకుండా రేట్లు పెంచాలి. ఇదంతా తీసుకుని సక్రమంగా చేసి జాయింట్ అకౌంట్ పెట్టి ఒక్క పైసా దుర్వినియోగం కాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాం.

క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌గురించి గౌరవ సభ్యురాలు అడిగారు. ఈ ఆస్తుల విషయంలో ఒక విచిత్రమైన కేసును మొన్ననే చూశాం. ఎంతోమందికి చర్చిలు మంజూరైనా వారు కట్టడంలేదు. చర్చిలు కట్టడానికి నిధులిచ్చినా ఒక్కటి కూడా కట్టకపోవడంవల్ల మీరు కడతారా? కట్టరా, కట్టకపోతే వేరేవారికి కేటాయిస్తామని నోటీసులిచ్చాం. అటువంటి ఆస్తుల్ని వెంటనే తీసుకుంటాం. మైనారిటీలకు ఏ ప్రాధాన్యత ఇస్తామో, క్రిస్టియన్ సోదరులకుకూడా అదే ప్రాధాన్యతనిస్తాం. వారికి కూడా అవే పథకాలు, అవే ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. ముస్లిం మైనార్టీలకు ఏ విధంగా అమలుచేస్తామో, వీరికి కూడా అదేవిధంగా అమలుచేస్తాం. వీళ్ళ ఆస్తుల్ని కూడా కాపాడాల్సిన అవసరముంది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అనంతపురంలో ఎం.ఎల్.ఏలు, ఎం.పిలు కలిసి ఆక్రమించిన క్రిస్టియన్ మైనార్టీకి సంబంధించిన భూమి గురించి మేము గత 10 సంవత్సరాల నుంచి ఎంత కొట్లాడినా మమ్మల్ని జైల్లో పెడ్తున్నారుకానీ ఆ భూమి విడుదల కావడంలేదు.

డా. పల్లె రఘునాథరెడ్డి : అనంతపురం జిల్లాలో క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించిన ఆస్తుల్ని తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. అది కోర్టులో ఉంది. It is under *sub judice*. కోర్టు నిర్ణయం ఏ విధంగా వస్తుందో దానిని మాత్రం ప్రభుత్వం అమలుచేసేదానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ మాకు వ్యక్తులకంటే వ్యవస్థ ముఖ్యమైంది. ఎందుకంటే అది కమ్యూనిటీ ఆస్తి. మనుష్యులుపోతే ఏమీ కాదు. కానీ వ్యవస్థకానీ, కమ్యూనిటీకానీ దెబ్బతినకూడదు. మైనారిటీలకు ఇచ్చే హక్కులను పరిరక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు పోతోంది. గౌరవ సభ్యులను నేను కోరేది ఒకటే. ఈ ఆస్తులు చాలా అపారమైనవి, ముఖ్యమైనవి. కనుక మీ, మీ ప్రాంతాల్లో ఎక్కడైనా కూడా ఈ ఆస్తులు దుర్వినియోగమవుతోందని తెలిస్తే వాటి వివరాలు మా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వపరంగా మా చేతనైన సహాయాన్ని చేస్తూ ఇవి కాపాడడానికి మా సర్వశక్తులూ ఒడ్డుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : కన్‌వర్టెడ్ క్రిస్టియన్స్ గురించి సభ్యులు అడిగారు.

డా. పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, వక్ఫ్ యాక్ట్‌కు ఉన్నట్లు క్రిస్టియన్ యాక్ట్‌లేదు. దానిని ఏ విధంగా చేయాలో కూడా చూస్తాము. ఈ కన్‌వర్షన్స్ గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి ఏ విధంగా చేస్తే క్రిస్టియన్ మైనార్టీ సోదరులకు మేము సహాయం చేయగలమో సానుకూల దృక్పథంతో ఆలోచించి చేస్తాం.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ముస్లిం మైనార్టీలను హజ్ కమిటీలద్వారా ఎంపికచేసి వారిని హజ్‌యాత్రకు వెళ్ళడానికి ఏర్పాట్లుచేయడం జరిగింది. ప్రతి సంవత్సరం చేస్తున్నారు. కొంత సబ్సిడీమీద వారికి టికెట్స్ ఇస్తున్నారు. అదేవిధంగా క్రిస్టియన్ మైనార్టీకి సంబంధించిన వారికి కూడా జెరుసలేం వెళ్ళడానికి కొంత సహాయం చేస్తామని ఇదివరకు చెప్పినట్లు నాకు గుర్తు. దాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన శ్రద్ధ తీసుకుంటుందో తెలియజేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి : ఇంతకుముందు చెప్పిన విధంగానే ముస్లిం మైనార్టీలకు ఏ సౌకర్యాలు అందచేస్తున్నామో అదేవిధంగా క్రిస్టియన్ మైనార్టీస్‌కు కూడా తప్పకుండా ఇస్తాం. కాబట్టి జెరుసలేంకు కూడా ఉంది. గత సంవత్సరం కొంతమందిని పంపించాము. ఈ సంవత్సరం కూడా దానిగురించి ప్రయత్నం చేస్తాం.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా మైనార్టీ శాఖామంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి రెండు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్ళాలనుకుంటున్నాను. ప్రభుత్వం ఇచ్చిన గెజెట్‌లో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కడపలో పెడ్తామని చెప్పారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రి గారు కర్నూలు పర్యటనకి వెళ్ళినప్పుడు ఉర్దూ విశ్వవిద్యాలయం కర్నూలులో పెడ్తామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటినుంచి కడపలో ఉన్నటువంటి మైనారిటీలందరూ

కూడా నిరంతరాయంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఇప్పటికి దాదాపు 10, 15 రోజులైపోయింది. వీలైనంత త్వరగా ఆ గందరగోళాన్ని పరిష్కరించాల్సిన అవసరముంది.

కడపలో అమీన్‌పీర్ దర్గా అని చాలా పెద్ద దర్గా ఉంది. బాలీవుడ్ నటులు, తెలుగు నటులు అందరూ కూడా ఆ దర్గాకు వెళ్తుంటారు. చాలా ప్రాముఖ్యమైన దర్గా. పెద్ద దర్గా అంటారు. ఇటీవల అక్కడ ఉర్సు కార్యక్రమాలు జరిగినప్పుడు అక్కడి పీఠాధిపతులు రమ్మంటే నేను కూడా వెళ్ళాను.

ఉ. 11.30

బాధాకరమైన విషయం ఏమిటంటే మా వక్ఫ్ బోర్డు, ముస్లిం మైనారిటీ డిపార్టుమెంటు నుండి విపరీతమైన వేధింపులున్నాయని అక్కడి పీఠాధిపతులు చెప్పారు. ఎంతో ప్రాముఖ్యత గల దర్గా మాకు ఉంది. ఎంతోమంది నమ్మకం, విశ్వాసంతో ఉండే దర్గాలో ఆ పీఠాధిపతికి విపరీతమైన వేధింపులు ఈ డిపార్టుమెంటుల నుండి వస్తున్నాయి. అవసరమైతే ఆ పీఠాధిపతిని పిలిపించి ఆ సమస్యను పరిష్కరించాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, రెండవ విషయం ఒకప్రాంతంలో ఆరువేల ఎకరాలు, మరో ప్రాంతంలో ఇరవైవేల ఎకరాలని ఇందాక మీరు చెప్పారు. స్వయంగా నాకు సంబంధించిన ఒక సమస్య వచ్చింది. ఇటీవల నా సొంత ఆస్తి, తరతరాల నుండి నాకు సంక్రమించిన ఆస్తిలో నేను నా తమ్ముడు పార్టీషన్ చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళితే, 24వ సర్వే నెంబరులో 1ఎకరం, 27సెంట్లు వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తి, దానిని ఎవ్వరికీ రిజిస్ట్రేషన్ చేయవద్దని లెటర్ వచ్చింది. మాకు అర్థం కాలేదు. వెంటనే కలెక్టర్‌గారి దృష్టికి, అక్కడుండే మైనారిటీ డిపార్టుమెంటు దృష్టికి తీసుకువెళ్లాను. అక్కడ తేలిన విషయం ఏమంటే పొరపాటున 424వ సర్వే నెంబరు బదులు 24వ సర్వే నెంబరు అని రాశారు. మా ఆస్తి మేము ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలంటే వీళ్లు తప్పుగా ప్రచురించినందు వలన అది సాధ్యపడలేదు. ఇప్పటికి మూడు నెలల నుండి మా వాళ్లు తిరుగుతూనే ఉన్నారు. ఈ ప్రాసెస్ లో నేను స్వయంగా మాట్లాడినప్పటికీ ఫైల్ మూవ్ కావడం లేదు. వాళ్లకిష్టమొచ్చిన విధంగా చేసుకుంటూ పోతే చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందా లేదా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఎంప్లాయ్‌మెంట్‌లోనూ, ల్యాండ్ హోల్డింగ్స్‌లోనూ, మైనారిటీస్ యొక్క షేర్ తక్కువగా ఉన్నాయని Sachaar Committee, రంగనాధ్ మిశ్రా కమిషన్‌లు నివేదికలు ఇచ్చాయి. మైనారిటీలకు సంబంధించి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందని అడిగాను, మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు. దాని గురించి మంత్రిగారు సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు కడప దర్గా గురించి అడిగారు. ఇది అతి ప్రాముఖ్యత గల దర్గా. ఈ దర్గాకు చాలా మంది భక్తులు వెళతారు. నేను కూడా స్వయంగా చూశాను. అక్కడి పీఠాధిపతి కూడా నా దగ్గరకు వచ్చారు. ఎందుకంటే ఆయన మీద ఏదో ఉంది, దానిని తొలగించాలంటే స్టేకూడా ఇచ్చాము. ఆయన కంటిన్యూ కావాలని

కూడా చెప్పడం జరిగింది. కాకపోతే ఏ దర్గా అయినా సరే వచ్చే నిధులను సొంతంగా కాకుండా వ్యవస్థకు ఇచ్చే ఆలోచన చేయాలని అన్నీ దర్గాల పీఠాధిపతులను పిలిచి, ఒక సారి మీటింగు ఏర్పాటు చేయాలనుకున్నాము.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : వారు మసీదుకు వచ్చిన వారి వద్ద నుండి కూడా ఏమీ స్వీకరణ చేయరు.

డా. పల్లె రఘునాథ రెడ్డి : వారు మంచివారై ఉండవచ్చు. కానీ కొన్ని ప్రాంతాలలో మాకు ఆరోపణలు వచ్చాయి. ఎందుకంటే అల్లాకు సంబంధించిన ప్రతి పైసా కూడా ప్రజలకు ఉపయోగ పడాలి కాబట్టి కర్ణాటక లోని కొన్ని దర్గాలు బాగా పనిచేస్తున్నాయి. కాబట్టి ఆవిధానం ఇక్కడ అమలు చేస్తే బాగుంటుందని మా కమీషనర్‌కు చెప్పాను. దాని స్థితిగతులు చూసి ఏ విధంగా చేస్తే ఒక్క పైసా కూడా వృథా కాకుండా కాపాడవచ్చో చూసి సకల చర్యలు చేపడతాము. అదేవిధంగా రికార్డులలో తప్పులు ఉన్న మాట వాస్తవమే. అందుకే ఇటువంటి సమస్యలు ఎక్కడైనా వస్తే దానిని పరిష్కరించమని District Minority Welfare Officer, District Collector లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు ఇస్తాము. గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు Sachaar Committee రంగనాధ్ మిశ్రా, కమిషన్‌ల గురించి చెప్పారు. దీనిలో ఉన్న సమస్య ఏమిటంటే కొంత రిజర్వేషన్ గురించి ఉంది. సాధారణ అభ్యర్థికి 4 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. ఇంకా స్థితిగతులను మెరుగుపర్చడానికి ఏమైనా అవకాశాలుంటే చూస్తాము. తప్పకుండా వారికిచ్చే కోటాను పూర్తి చేస్తాము.

MR. CHAIRMAN: Now, at the request of the Members, all the remaining Questions are postponed. Now, the House is adjourned for 15 Minutes Tea Break.

(Then, the House adjourned at 11-36 a.m.)

---

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12:41 P.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Presentation of petition by Sri P.J. Chandrasekhar Rao.

(3) Presentation of Petition

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, చిత్తూరు జిల్లా తిరుపతి అర్బన్ మండలంలోని సెట్టిపల్లి పంచాయితీ భూముల్లో కొని రిజిష్టర్ చేయించుకున్న భూములకు సంబంధించిన దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని, అవి వారు పేరు మీదకు క్రమబద్ధీకరించాలని చెప్పి చెబుతూ నేను పిటీషన్ సమర్పిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఏమిటది?

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా తిరుపతి అర్బన్ మండలంలోని సెట్టిపల్లి పంచాయితీ భూములను క్రమబద్ధీకరించాలని బి.నాగరాజు తదితరులు పిటిషన్ సమర్పించారు. రైత్వారీ పట్టాలిచ్చేందుకు ఆర్‌డిఒ గారు పరిశీలన జరిపి, తగు నివేదిక ఆర్.ఒ.సి.జి. 356/2014ప్రకారం 25-04-2014 తేదీనాడు, చిత్తూరు జిల్లా కలెక్టరు వారికి పంపారు. పైడిపల్లి గ్రామం, తిరుపతి రూరల్ మండలంలో ఇదే తరహా సమస్యలపై ప్రత్యేక అబాలిషన్ చట్టం యాక్ట్, 1945, కొన్ని సవరణలు జి.ఒ.యమ్.యస్. 548, రెవెన్యూ జె.యల్ డిపార్ట్‌మెంటు 29-08-2013 వ తేదీ కొన్ని సవరణలు ప్రకారం రైత్వారీ పట్టాలు ఇచ్చారు. ఇదేవిధంగా సెట్టిపల్లి పంచాయితీలోని కొనుగోలు చేసి, రిజిష్టర్ చేసిన భూములకు సంబంధించిన వారికి న్యాయం చేయాలని పిటీషన్ సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించారు.)

MR. CHAIRMAN: Now, Item No.2 - All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

(4) **PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:**

A copy in each of the 15th, 16th and 17th Annual Report of the Andhra Pradesh Road Development Corporation for the years 2011-12, 2012-13 and 2013-14, as required under Section 38(4) of the Andhra Pradesh Road Development Corporation Act, 1998.

Item No.III – Short Discussions – We will first take up short discussion on Labour problems.

(5) **కార్మిక సమస్యలపై లఘు చర్చ ః**

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, కార్మిక సమస్యలపై గత సమావేశంలోకూడా లఘు చర్చ చేసి అనేక అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. గౌరవ కార్మిక శాఖా మంత్రిగారు వాటన్నింటిని నోట్ చేసుకుని, అందరితో సంప్రదించి వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తామని ప్రకటించారు. కానీ దురదృష్టవశాత్తు ఈ రోజువరకు మంత్రిగారు సభలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం వైపు నుంచి గాని, డిపార్టుమెంటు వైపునుంచి గాని ఏరకమైన చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరంగా భావిస్తున్నాను. నేను మనవి చేస్తున్న విషయాలకు సంబంధించి మీకు ఒక నోటు ఇస్తున్నాను. ఈ నోటు చాలా అసమగ్రంగానూ, అసలైనసమస్యలకు సంబంధించకుండా, ఏదో కంటితుడుపు చర్యగా ఉన్నది. దీనిలో ఒక ఐదు అంశాల గురించి ప్రస్తావించడం జరిగింది. దానిలో రాష్ట్రంలోని కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనాలు మరియు ఇతర సర్వీసు నిబంధనలు అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు వేలాది మంది ఉన్నారు. దానికి సంబంధించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో గాని, వైద్య డిపార్టుమెంటులోగాని, రోజూ సరఫరా చేసే వాటర్ స్కీములోగాని, పంచాయితీ రాజ్ శాఖలో గాని కాంట్రాక్టు, థర్డ్‌పార్టీ కాంట్రాక్టు సిస్టమ్‌లో అనేక వేల మంది పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలు నిర్ధారించడమే కాక, మన రాష్ట్రప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం కూడా ఇచ్చింది. ఆ తరువాత ఏఏ ప్రభుత్వ సంస్థలలో ఖాళీలు

ఉన్నాయో విచారిస్తామన్నారు. మొన్న కార్మిక శాఖమంత్రిగారు మాట్లాడుతూ, మేము ఇంకా సమావేశాలు పెట్టుకుని, దానిమీద ఒక అవగాహనకు రావలసి ఉందని చెబుతున్నారు. ఎనిమిదినెలలు పూర్తయినప్పటికీ, ఆ రకమైన నిర్లక్ష్య ధోరణి ప్రభుత్వం చూపించడం, అత్యంత తక్కువ పేమెంటు, ఉద్యోగ భద్రత లేనటువంటి వాళ్లు, కాంట్రాక్టు పేరుతో ఉన్నటువంటి వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రద ర్శించడం చాలా అభ్యంతరకరమైన విషయం.

మ12.50

రెండవ విషయం ఏమంటే ప్రయివేటు రంగంలో ఉన్నటువంటి కాంట్రాక్టు వర్కర్లు. ఇందులో ఉన్నటువంటి కాంట్రాక్టు వర్కర్లు, కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ అండ్ రెగ్యులేషన్ చట్టము ప్రకారంగా శాశ్వతమైనటువంటి పనులలో ఉండేటువంటి పనుల దగ్గర శాశ్వతమైనటువంటి కార్మికులే ఉండాలనీ చట్టం నిర్దేశిస్తుంది. కానీ ఈ రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రయివేటు పరిశ్రమలలో కానివ్వండి, ప్రభుత్వ పరిశ్రమలలో కానివ్వండి, ఇండస్ట్రీస్‌లో కానివ్వండీ, కాంట్రాక్టు లేబర్ అన్నది order of the day అయింది. అందరూ కాంట్రాక్టు, పొరుగుసేవల పద్ధతిలో పని చేయించుకోవడం వల్ల వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం వారికి ఇ.ఎస్.ఐ సౌకర్యం లేకపోవడం, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం లేకపోవడం, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ లేకపోవడం, టర్మినల్ బెనిఫిట్స్ లేకపోవడం, గ్రాట్యుటీ బెనిఫిట్స్ లేకపోవడం, అత్యంత దయనీయమైనటువంటి పరిస్థితులలో కాంట్రాక్టు, పొరుగుసేవలు ఉద్యోగులు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వైపు నుంచి వీరికోసం ఈ దిశగా ఏ మాత్రం చర్యలు చేపట్టకపోగా కాంట్రాక్టు సిస్టమ్‌ను ఇంకా పెంచి పోషించే వైఖరి ఈ ప్రభుత్వం కొనసాగించడం జరుగుతుంది. దీనిని వెంటనే మానివేయకపోతే భవిష్యత్తులో తీవ్రమైనటువంటి పరిణామాలు వచ్చే ప్రమాదం ఉన్నది. గత శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచి నిన్నటి వరకు కూడా 5,6 లక్షల మంది కార్మికులకు ప్రాతినిథ్యం వహించేటువంటి ఆ కార్మిక సంఘాలు, వాళ్ల నాయకులు కార్యకర్తలు ఇందిరా పార్కు దగ్గరకు వచ్చి వారి సమస్యల గురించి తెలియజేస్తున్నారు. ప్రభుత్వం వాళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతున్నది. ప్రభుత్వం డిపార్టుమెంట్‌ల ద్వారా కానీ, మంత్రి గారి ద్వారా గానీ , లేదా ముఖ్యమంత్రి గారు గానీ ,గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు గాని అధికారాలు కేటాయించి వాళ్లను పిలిచి మాట్లాడి, వాళ్ల సమస్యలు ఏమిటని, మేము ఏమి వాగ్ధానం చేశాము, చట్టము ఏమి చెబుతున్నది మనము ఏమి చేయాలన్నది అనే దాని మీద విచారణ చేయాలనే దాని మీద ప్రభుత్వం ఏ మాత్రం సిద్ధంగా లేదు. మీరు ధర్నాలు, ఒత్తిడులు చేస్తే మేము మట్లాడమండీ, ఊరేగింపులు చేస్తే మేము బయపడమండీ అనేటువంటి వ్యతిరేక ధోరణి ఏదైతే ఉందో ఇది కష్టజీవులైనటువంటి వాళ్లు, సంపదను సృష్టించేటువంటి వాళ్లు, శ్రమజీవులైనటువంటి వాళ్ల మీద ఈ రకమైన శత్రుపూరితమైన వైఖరిని అవలంభించడం అనేది ఏ సంక్షేమ రాజ్యంలో గానీ, ఏ ప్రజాస్వామిక వ్యవస్థలో గానీ శుభ సందేశాన్నీ ఇవ్వకపోగా చాలా నష్టం కలిగించేటువంటి సందేశాలు ఇస్తున్నారు. ప్రభుత్వాన్ని దయచేసి నేను అడిగేదేమనగా... తమ యొక్క లేబర్ పాలసీ ఏమిటి? There is no policy as such right now. ఒక లేబర్ పాలసీ లేదు. కాంట్రాక్టర్లు ఏవరు? ఈ ప్రభుత్వమే, మరి చంద్రబాబు గారు నాయకత్వంలో ఉన్నప్పుడే వీరు ట్రేడ్ యూనియన్స్‌కు వ్యతిరేకంగా, కార్మికులకు వ్యతిరేకంగా అనేక స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. గతంలో వాళ్లు ఒడిపోవడానికి కూడా ఈ స్టేట్సమెంట్స్ కారణభుతమైనాయి. ఆ తరువాత

ఆయన మేము తప్పు చేశామని ఒప్పుకున్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత అదే తప్పు వైపుకు అదే ప్రయత్నం వైపుకు పోవడం అనేటువంటిది వాళ్ల రాజకీయంగాను ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అదే న్యాయంగా కూడా పరిశీలించవలసిన అవసరం ఉన్నది. కాంట్రాక్టు కార్మికులు కోర్ సెక్టార్‌లో, ఒక ఇండ్రస్టీ లో కాంట్రాక్టు ఉద్యోగులను ఎక్కడ పెట్టుకోవాలి, ఎక్కడ పెట్టుకోకూడదు అనేదానికి సంబంధించినటువంటి చట్టాలకు సంబంధించి కూడా మొత్తం భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టు లేబర్ అనేటువంటి వాళ్లను కోర్ సెక్టార్‌కు మాత్రమే వర్తించేటట్లుగా నాన్ కోర్ సెక్టార్స్‌లో కాంట్రాక్టు వాళ్లను పెట్టుకోవచ్చని చట్ట సవరణ చేయడమే కాకుండా ఈ కాంట్రాక్టు లేబర్ రెగ్యులరైజ్ చేయడానికి రెగ్యులేషన్ చట్టంలో అడ్వైజరీ బోర్డు ఏదైతే ఉన్నదో వీటిని ఎట్లా పరిశీలించాలి? వేతనాలు ఎలా ఉండాలి? ఎవరు కాంట్రాక్టు పెట్టుకోవాలి? ఎవరు పెట్టుకోకూడదని నిర్ణయించే నిర్ణయాత్మకమైనటువంటి ట్రైపార్టైట్ కమిటీని పెట్టుకోవాలనే చట్టంలో ఉన్నటువంటి ఆస్కారాన్ని చట్టంలో ఉన్నటువంటి క్లాజులను తొలగిస్తూ మొట్టమొదటి చట్టం చేసింది ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గతంలో చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడే చేశారు. ఇప్పుడు తప్పు చేసినప్పుడు ఒప్పుకున్న తరువాత ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టు లేబర్ కనీస వేతనాలు కానీ, సర్వీస్ కమిషన్స్ కానీ, రెగ్యూలరైజేషన్ కానీ లేదా భవిష్యత్తులో ఏ విధంగా దీన్ని prohibit చేయబోతున్నారనే విషయంలో కానీ నిర్ధిష్టమైనటువంటి కార్యాచరణ కానీ సంప్రదింపులు కానీ ప్రయత్నాలు కానీ ఈ ప్రభుత్వం చేయకుండా ఉండేటువంటిది చాలా కష్టమైనటువంటి విషయము. ఇది భరించరానటువంటి విషయము. కార్మికులు చూస్తూ ఊరుకోనటువంటి విషయము. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయం మీద serious గా తీసుకొని దీనికి కార్యాచరణ ప్రణాళికను అందరిని కాన్ఫిడెన్స్‌లో తీసుకొని అందరితో చర్చించి రూపొందించవలసిన అవసరం ఉన్నది. కనీసవేతనాలకు సంబంధించినటువంటి అంశం. కనీసవేతన రంగం క్రింద మన రాష్ట్రంలో 63 అసంఘటిత రంగపరిశ్రమలను గుర్తించడం జరిగింది. 63 అసంఘటిత రంగపరిశ్రమలలో దాదాపుగా కొన్ని అందులో పర్మనెంట్‌గానా, టెంపరరీగానా, కాంట్రాక్టుగానా అనే విషయాలు పక్కన పెడితే కనీసవేతన రంగంలో పనిచేసేటివంటి వాళ్లు కొన్ని లక్షల మంది వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలకు సంబంధించిన వారు ఉన్నారు. వీరికి కనీస వేతనాలు నిర్ధారించడానికి 1948లో ఉన్నటువంటి కనీసవేతనాల చట్టం ప్రకారంగా ఒక సలహ మండలి అనేటువంటిది ఉండాల్సినటువంటి అవసరం ఉన్నది. కార్మికుల తరఫున, యాజమాన్య తరఫున ప్రభుత్వం తరఫున ఈ త్రైపాక్షిక మండలి అనేది ఉండాలి. మన రాష్ట్రం విడిపోయింది, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇంతవరకు కనీసవేతన సలహమండలిని నిర్ణయించే దానికి కూడా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. ఇంకా చూస్తాము, చేస్తామనే సలహా సంఘాన్ని తిరిగి ఏర్పాటు చేస్తామనే దానిలో ఉన్నదంట. ఏమి ప్రక్రియ? ఒక్కరోజులో పని ఇది. అయినా కానీ పేదల యెడల, కష్టజీవుల యెడల ప్రభుత్వానికి ఉన్నటువంటి వైఖరికి ఇది దర్పణం పడుతున్నది. .ఈ వైఖరి మార్చుకోవలసినటువంటి అవసరం ఉన్నది. అధ్యక్షా, ఈ సలహా మండలిలో మమ్మల్నో లేకపోతే ఇంకొకరిని వేయరు. వాళ్ల పార్టీ వాళ్లనే వేసుకుంటారు. వాళ్ల పార్టీ వాళ్లకే పదవులు ఇస్తారు. దానికి ఒక arrangement అయితే ఉంటుంది. ఆ arrangement లో పిరియాడికల్‌గా కూర్చోని చర్చించవలసి ఉంటుంది. ఆ అవకాశం కూడా లేకుండా కార్మిక వ్యతిరేకమైనటువంటి భావజాలంతోటి, ఆలోచనల తోటి, ముందుకు పోతున్నటువంటిది చాలా కష్టమైనటువంటి విషయము. ఈ రోజున జాతీయ స్థాయిలో కానీ

రాష్ట్రస్థాయిలో కానీ నిర్ధారించిన కొన్ని ప్రామాణిక సూత్రాల ప్రకారంగా మనిషి యొక్క కనీసావసరాలను దృష్టిలో పెట్టుకొని కనీసవేతనం రూ.15వేల రూపాయలు ఉండాలనీ చెప్పి తీర్మానం చేయడం జరిగింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా ఆమోదించింది. కానీ ఈ రోజున కనీసవేతనాలు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.6,000లు, రూ.6,700లుగా ఉన్నది. అది కూడా అమలు జరగడం లేదు. రూ.6,000లు 6,700లుగా ఉన్నది. సరిపోదు. రూ.15,000లు ఉండాలనేటువంటి డిమాండు ఉన్నది, శాస్త్రీయత ఉన్నది. నిబద్ధత ఉన్నది. ప్రభుత్వం ఆమోదించి ఉన్నది. 10 వ వేతన కమిషన్‌లో కనీస వేతనం 13 వేల రూపాయల క్రింద వాళ్లు నిర్ధారించడం జరిగినది. అయినప్పటికి ఈ రూ.6,700లు ఎప్పుడో కాలం చెల్లినటువంటి ఆ జి.ఓను, ఇంకా అది కూడా సరిగా అమలు జరగకున్నా ఎవరు పట్టించుకునే వారు లేరు. దాని గురించి Labour enforcement గానీ జి.ఓలు implement కానీ దాన్ని సమన్వయ పరిచేది కానీ supervise చేసేది కానీ direction ఇచ్చేది కానీ లేదు. అధ్యక్షా నేను మనవి చేస్తున్నాను కనీసవేతనాలు చెల్లించని, వీలులేనటువంటి, చేతకానటువంటి ఏదైనా ఒక ఇండస్ట్రీకానీ ఉంటే there is no need for existence of such an industry అని చెప్పి సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది.

మ. 1.00

అయితే, ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చిన్న, సన్న, మధ్యతరగతి పరిశ్రమలలో పనిచేస్తున్న లక్షలాది మంది ప్రజలలో మెజారిటీ ప్రజలకు కనీస వేతనాలు కూడా అందకుండా వారు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వీటన్నింటిని ఎవరితో చర్చించాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారిని, కార్మిక శాఖా మంత్రిగారిని కలిసి మమ్మల్ని పిలిస్తే, చర్చల్లో కూర్చుందామని చెప్పాము. స్వర్ణాంధ్రప్రదేశ్‌ని, నవ్యాంధ్రప్రదేశ్‌ని నిర్మించుకోవడంలో కష్టజీవుల, కార్మికుల యొక్క పాత్ర చాలా ప్రముఖమైనది. మేము మీకు ఏ విధంగా, మీరు మాకు ఏ విధంగా సహకరించగలరో చర్చల ద్వారా తెలుస్తుంది. అలాగే, ప్రస్తుతం ఉన్న సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో అందరం కలిసి కూలంకషంగా చర్చించుకుందామని వారితో నేను వ్యక్తిగతంగా కలిసి చెప్పడం జరిగింది. తదుపరి ప్రభుత్వానికి ఉత్తరాలు కూడా వ్రాయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలతో సంతకాలు పెట్టించి, ముఖ్యమంత్రిగారికి ఒక రెప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన ఈ 8 నెలల కాలంలో 16 సార్లు వివిధ పరిశ్రమల అధిపతులతో కలిశారు. మనకు పరిశ్రమలు రావాలి, వారి సమస్యలు ఏమిటో తెలుసుకోవాలి, దానికి నేను ఏమీ అభ్యంతరం పెట్టడం లేదు. ఒక్కసారి అయినా ఈ పరిశ్రమల లోను, వివిధ రంగాలలో పనిచేసే వారితో లేదా ఇతరత్రా పనిచేసే వారి సమస్యలను పరిష్కరించడం కోసం ఆ కార్మిక సంఘాలను పిలిచి, వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అధ్యక్షా? ఒక్కసారి కూడా వారిని పిలవకపోగా, పిలిచే సమస్యే లేదనే మెసేజ్‌ని పంపిస్తున్నారు. అంటే, కావాలని కార్మిక వర్గాలను, కష్టజీవులను, ట్రేడ్ యూనియన్లను, అత్యంత the most organized people's organization భారతదేశంలో ఏమైనా ఉన్నాయా అంటే, అవి కేవలం కార్మిక సంఘాలు మాత్రమే.

వారందరూ కూడా క్రమశిక్షణ, రిజిస్ట్రేషన్లు కలిగి, చట్టబద్ధత, హక్కులు, బాధ్యతలు కలిగినవి ఏమైనా మన భారతదేశంలో ఉన్నాయంటే, అవి కేవలం కార్మిక సంఘాలు మాత్రమే. అటువంటి కార్మిక సంఘాలను పట్టించుకోకుండా, శత్రుపూరితమైన వైఖరిని ప్రదర్శించడం అనేది చాలా దురదృష్టకరం. ఇది రాష్ట్రానికి మంచి చేయకపోగా, కీడు చేస్తుందనే విషయాన్ని ఈ ప్రభుత్వం గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అసంఘటిత రంగ కార్మికులు మన రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నారు. మన రాష్ట్రంలో సుమారు 5 కోట్ల మంది జనాభా ఉంటే, అందులో ఒక కోటి, 50 లక్షల మందికి పైగా అసంఘటిత రంగ కార్మికులుగా ఉన్నారు. ఆటో డ్రైవర్లుగా, రిక్షాలు నడుపుకునే వారు, నెత్తిమీద బుట్టలు పెట్టుకుని అమ్ముకునే వారు గానీ, ఫుట్ పాత్ వ్యాపారాలు చేసే వారు గానీ, మట్టి పనులు చేసే వారు, రకరకాలుగా ఉన్నారు. ఈ విధంగా చూసినట్లయితే, సుమారు ఒక కోటి, 50 లక్షల మంది వరకు కార్మికులు ఉన్నారు. వీరికి పని గంటలు లేవు. వారు ఎక్కడికి వెడుతున్నారో, ఎక్కడ నివసిస్తున్నారో ....

మిస్టర్ ఛైర్మన్ ః వ్యవసాయ కార్మికులు కాకుండానా...

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు ః వ్యవసాయ కార్మికులు కాకుండానే అధ్యక్షా. ఇంత మంది వివిధ రంగాలలో ఉన్నారు. అసంఘటిత రంగానికి సంబంధించి ఒక కమీషన్ జాతీయ స్థాయిలో నియమించబడింది. ఆ కమీషన్ భారతదేశం అంతా తిరిగి, వివిధ శాఖలను అన్నింటిని ఎంక్వైరీ చేసి, ట్రేడ్ యూనియన్లను కూడా ఎంక్వైరీ చేసింది. అంతేగాకుండా, క్షేత్రస్థాయిలో కూడా పరిశీలించింది. వారు ఇచ్చిన నివేదిక ఏమిటంటే, గ్రామీణ ప్రాంతంలో ఉండే వ్యవసాయ కార్మికులకి ప్రత్యేకించి చట్టం తీసుకురావాలి, పట్టణ ప్రాంతాలలోను, మండల ప్రాంతాలలోను, ఆర్గనైజ్డ్ సెక్టారులో ఉన్న అన్‌ఆర్గనైజ్డ్ కార్మికులకు ప్రత్యేకంగా ఒక చట్టం తీసుకురావాలని రికమెండ్ చేయడమే కాకుండా, చట్టాన్ని కూడా చేశారు.

మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ అసంఘటిత రంగం కార్మికులకు సంబంధించి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాములో ఒక చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. అయితే, దానికి రూల్స్ ఫ్రేమ్ చేయాలి. వ్యవసాయ రంగానికి అయితే రూల్సును ఫ్రేమ్ చేయ లేదు. సంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు, లేక నిర్మాణ రంగంలో పనిచేసే వారికి ఒక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేశారు. వారికి సెస్సు కూడా పెట్టారు. వారి జీతాలకు సంబంధించి సక్రమమైన నగదు పంపిణీ లేదు, ప్రాపర్ ఎన్‌రోల్‌మెంటు లేదు, ప్రాపర్ రెన్యువల్ లేదు, ప్రాపర్ అడ్మినిస్ట్రేషన్ లేదు. ఇటీవల ప్రభుత్వం మోటారు డ్రైవింగులో పనిచేసే వారికి అంటే ఆటోలు, బస్సులు, టాక్సీలు, ట్రక్కులు, లారీలు, క్లీనర్లు మొదలైన వాటికి సంబంధించిన అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు మన రాష్ట్రంలో దాదాపుగా 20 లక్షల మంది ఉంటారనేది ఒక అంచనా. ప్రస్తుతం తిరుగుతున్న ఆటోలు, కార్లు, బస్సులకు సంబంధించి వారి లైసెన్సుల వివరాల ఆధారంగా ఈ ఆలోచన చేశారు.

మిస్టర్ ఛైర్మన్ ః రహదారి ప్రక్కన ఉండే హాకర్స్ మొదలైన వారు కూడా ఉన్నారు.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు ః మీరు సమయానికి గుర్తు చేశారు. నేను వరుస క్రమంలో చెపుదామని అనుకున్నాను. భారతదేశంలో వాజ్‌పేయ్‌గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సుప్రీం కోర్టులో ఒక కేసు వేయడం జరిగింది. సుప్రీం కోర్టు జడ్జీలు సంవత్సరానికి సుమారు రూ.50,000కోట్లు వస్తు మార్పిడి అనేది ఈ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హాకర్స్, వెండర్స్ ద్వారా జరుగుతోందని చెప్పారు. జిడిపిలో వీరి భాగస్వామ్యం ఏదైతే ఉందో, it is not less than any other section. వ్యవసాయం గానీ, సర్వీసులు కానీ, మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టారు గానీ, ఎంతైతే కంట్రిబ్యూట్ చేస్తుందో, దానికంటే ఎక్కువగా కంట్రిబ్యూట్ చేస్తున్న రంగం ఈ రంగం అని చెప్పారు. దీనికి సంబంధించి ప్రత్యేకించి మున్సిపల్ అధికారులు ఒక ప్రక్కన నిలబడ్డారు, వీరికి గ్రీన్ ఏరియా, ఎల్లో ఏరియా, రెడ్ ఏరియా అని పట్టణాలలో, మున్సిపాలిటీలలో పెట్టి వారిని ఎక్కడికి రానివ్వడం లేదు. వీరిని మున్సిపాలిటీల వారు, పోలీసులు, రౌడీలు, గూండాలు అందరూ వచ్చి డబ్బులు అడుగుతారు. చట్టం, సుప్రీం కోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దాని ప్రకారం.... ప్రతి మున్సిపాలిటీలో మున్సిపల్ కమీషనర్, ఈ సంఘాలకి సంబంధించిన వారు అందరూ కూర్చోవాలి. ఈ ఏరియాలని స్పెసిఫై చేసి, వారికి షాపులు కట్టివ్వాలి. వారికి అన్ని ఏర్పాట్లు చేయాలి. వారికి త్రాగునీరు సౌకర్యం కల్పించాలి. వారికి విశ్రాంతి గదులు, ఋణ సదుపాయాలు కూడా కల్పించాలి. ఎవరెవరు ఏ ఏ ప్రాంతాలలో ఉంటున్నారో, అందుకు తగిన వివరాలు తెలిపే గుర్తింపు కార్డులు ఇవ్వాలని చట్టం చేసి దాదాపు 10 సంవత్సరాలు గడిచాయి. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రకమైన అడుగులు ఏ మాత్రం పడకపోగా, వస్తువులు అమ్ముకునే వారు, లేక స్ట్రీట్ వెండర్స్ గురించి అసలు మనకేం సంబంధం అన్నట్లుగా ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు.

ఈ రకంగా సొంత వ్యాపారస్థులుగా ఉండి, ప్రభుత్వం మీద ఆధారపడకుండా, సామాజికమైన సేవలు అందిస్తున్నవారు, వివిధ వృత్తులలో ఉన్న వారికి తగిన సహాయం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే, ఆయన ఒక కమిటీని నియమించారు. అసలు రాష్ట్రంలో ఎంత మంది అసంఘటిత కార్మికులు ఉన్నారు, వారు ఏ ఏ రంగాలలో ఉన్నారు, వారికి మనం ఏమేమి చెయ్యాలనేవి ఆ కమిటీ ద్వారా చేయాలని అన్నారు. అందులో కేరళ రాష్ట్రంలో ఉన్న ఒక మాజీ ఐఏఎస్ అధికారిని, మోహన్ కందా గారు అప్పుడు మనకు ముఖ్యకార్యదర్శిగా ఉండే వారు ఆయనని, కర్ణాటకలో ఉన్న నిపుణులను, మన రాష్ట్రంలో ఉన్న నిపుణులతో డా. ఎం.సిఆర్‌హెచ్ ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో రెండు రోజులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 120 రంగాలలో అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. ఆరోజున ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి వారిలో సుమారు 50 శాతం మంది ఈ రంగంలో ఉన్నారని తేల్చారు. ఈ లెక్కలు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి హయాములో జరిగిన జనాభా లెక్కల వివరాలలోనివి ఈ గణాంకాలు. ఇప్పుడు 13 జిల్లాలతో కూడిన రాష్ట్రానికి సంబంధించిన దానిలో 2011లో వచ్చిన జనాభా లెక్కల ప్రకారం సుమారు రూ.1.50లక్షల మంది ఈ రకంగా పనిచేస్తున్న వారు ఉన్నారు. What is the responsibility? అసలు ప్రభుత్వానికి సంబంధించిన రియాక్షన్ ఏమిటి? వారేమీ జీతాలు పెంచమని అడగడం లేదు. వారందరూ స్వయం సహాయంతో పని చేసుకుంటున్నారు. 8వ తరగతి చదువుకోకపోతే ఆటో నడపడానికి వీలు లేదని, మరొక కారణంతో వారికి లైసెన్సులు ఇవ్వకుండా ఆంక్షలు పెడుతున్నారు. అలాగే

ఈ రంగంలో ఉన్న వారిని గుర్తించి మెంబరు కార్డులు ఇవ్వడం, లైసెన్సులు ఇవ్వడం, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం, వారికి ఆటోలు కొనుక్కోవడానికి, జీపులు కొనుక్కోవడానికి సహాయం చేయడం మొదలైన ప్రాసెస్సులు ఏమీ చేయడం లేదు. ఇవన్నీ చేయకపోగా, వాళ్ళు ఏదో పొట్టతిప్పలు పడి, అప్పులు చేసి, సొప్పులు చేసి, క్రిందా మీద పడి ఒక ఆటో తీసుకువస్తే, దానిని పోలీసులు, ఆర్.టి.ఓ. అధికారులు, మున్సిపాలిటీల వారు అందరూ డబ్బులు అడుగుతూ ఉంటారు. ప్రభుత్వం ఇది అంతా యాంటీ సోషలిస్టు అనే పద్ధతిలో చూస్తున్నారు. నెత్తి మీద బుట్టలు పెట్టుకుని, అక్కడ పండిన కూరగాయలు, వస్తువులు అమ్ముకోవడానికి పల్లెటూర్ల నుంచి పట్టణాలకు వచ్చే వారిని ఏ విధంగా చూస్తారో అందరికీ తెలుసు. Are they are not contributing to the prosperity of our country? అసలు ఏమీ పట్టించుకోవడం లేదు. రెండు పూటలా తిని కూర్చుని, వారినీ, వీరినీ దోపిడీ చేసి దోచుకునే వారు ఈ దేశంలో పౌరుడిగా గుర్తింపు పొందుతున్నారు. నిజంగానే ప్రభుత్వం మీద ఆధారపడకుండా, ప్రభుత్వం ఏం ఇచ్చింది అనే దానితో సంబంధం లేకుండా, అక్కడ విత్తులు విత్తిన వారు, కోతలు కోసిన వారు, కుప్పలు నూర్చిన వారు, చెమటలు కార్చిన వారు, ఎక్కడా మనుషులుగా గుర్తింపు పొందడం లేదు. వారికి చట్టం కల్పించినటువంటి, సుప్రీం కోర్టు ఆదేశించిన, ప్రభుత్వం చేసినటువంటి చట్టాలు క్రిందిస్థాయిలో ఉన్నవారికి చేరడం లేదు. పైగా, ఎన్నికల సమయంలో కులం పేరుతో, వారు ఓట్లు వేస్తే, మనం అధికారంలోకి వస్తాము. వాళ్ళు అజ్ఞానులు, చదువులు రాని వారు, తెలివి లేని వారు అనే నిర్లక్ష్య వైఖరి ఈ ప్రభుత్వ వర్గాలలోని వారిలో ఒక భావ జాలం ఉంది. ఈ భావ జాలం ఎక్కువ రోజులు ఉండదు. దీనిని పటాపంచలు చేసుకుని, ఈ కార్మిక వర్గం తన యొక్క శ్రేయో రాజ్యాన్ని కల్పించుకునే దిశగా తప్పనిసరిగా ముందుకు వస్తుంది. ఆ దిశగా మార్పులు వస్తున్నాయి. ఆ మార్పులని ప్రభుత్వాలు గమనించడంలో ఫెయిల్ అయినట్లయితే – అధ్యక్షా, నేను రెండు నిముషాల పాటు ఈ సబ్జక్టు నుంచి కొంచెం ప్రక్కకు వెడతాను.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీశ్రీ గారు ఏమన్నారు?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః శ్రీశ్రీ గారు ఏమన్నారు అనేది ప్రక్కన పెట్టండి సార్, ఒకప్పుడు శూద్రులుగా ఉన్నవారిలో ఈరోజున దాదాపు 10 మంది వరకు అగ్రవర్ణాలుగా అయిపోయారు.

మిస్టర్ ఛైర్మన్ ః తాజ్‌మహల్‌కు రాళ్ళు ఎత్తినవారు ఎంతమంది కూలీలుగా అయిపోయారో?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అయితే, ఆ అగ్రవర్ణాలలో ఉన్న కూలీలు, వెనుకబడిన వర్గాలలో ఉన్న కూలీలు, వీరందరినీ అగ్రవర్ణాలుగా చేసే ఒక భావ ధార మన సమాజంలో బలంగా ఉన్నంతకాలం సంక్షేమాన్ని గురించి ఎంత మాట్లాడినా అనవసరం. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళు ఎత్తిన కూలీలు ఎవరు? అసలు తాజ్ మహల్ డిజైన్ చేసిన ఇంజనీరు ఎవరు? అసలు ఆ డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయి? ఆ నిర్మాణంలో ఎంతమంది చనిపోయారు? ఒక చీర నేసి, అగ్గిపెట్టెలో పెట్టే నేర్పుగల నేతగాళ్ళ బొటన వేలు పోయిన ఏకలవ్యులు ఎంతమంది? కష్టజీవులు ఎంత మంది? ఇవన్నీ లెక్క లేవు సార్? They are the

unknown Solders in building the Society. వీరందరినీ మనం పట్టించుకోకుండా, నిర్లక్ష్యం చేస్తూ, మనం ఏదో ఇక్కడ ఉన్నామని చెప్పి, almost all except once or twice the Country and the State is ruled by the Minority in the name of the democracy, in the name of this given weakness in the people's represented to act. No more political parties are political establishment does not more than fifty per cent of House. Today, the Government in the centre has got only thirty per cent votes and they are commanding sixty five per cent of the seats. The same situation is their in the State of Andhra Pradesh too. The people in the Chair and the people in the helm of the affairs వారు ఏమి ఫీలవుతారు అంటే, మాకు ఓట్లు వేశారు, ప్రజలంతా మాతో ఉన్నారని చెపుతున్నారు.

ను. 1.10

ఇది సబ్జెక్టుకు సంబంధించిన అంశం కాకపోయినా పీపుల్ ఎవరు? ఓట్లంటే ఎవరివి? నిజమైనటువంటి పీపులు, నిజమైన ఓట్లు వేసి, నిజమైనటువంటి చెమట చుక్కలు, నిజమైన కష్టజీవులు వాళ్లకి సంబంధించిన విషయాలేవీ ప్రస్తావనలోకి రావడం లేదు. ఏది పట్టించుకోవడం లేదు. ఈ సమాజమే నాకు దేవాలయమని ఎన్టీ రామారావు గారు అన్నారు. దేవాలయాలు చూస్తే, ఆ దేవాలయంలో ఉన్న దేవుడెవరు? ధనికుడా, పేదవాడా? కష్టజీవా, లేక కూర్చుని బొజ్జలు పెంచుకుని దోపిడీ చేసేవాడా? ఈ ప్రభుత్వాలు చెప్పే ఈ సమాజమే నా దేవా లయం అన్న మాటని అందరూ ఒప్పుకుంటున్నారు. కానీ, సమాజంలో నేడు పూజలు అందు కునే దేవుడెవరంటే – పెట్టుబడిదారుడు, దోపిడీ దారుడు, దొంగలు, రౌడీలు దేవుళ్ల య్యారు. అసలైన కష్టజీవులు మాత్రం..

MR.CHAIRMAN: Ministry of Labour headed by Dr.B.R.Ambedkar, Sri Jagajeevn ram, Sri.Damodaram Sanjeevaiah... They all came from a coolie family. చిన్న కుటుంబాల నుండి వచ్చిన వాళ్లు వారంతా. కె.ఇ.కృష్ణమూర్తి గారూ.. మీరు చెప్పండి. అంజయ్య గారి కేబినెట్లో కూడా మీరున్నారు. సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు గారూ.. మీక్కూడా తెలుసు.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : సార్, తెలవడం కాదు. అంబేద్కర్ గారు హిందూ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా రాజీనామా చేసి బయటకు వచ్చారు. శ్రీ గుల్జారీలాల్ నందా గారు లేబర్ మినిస్టర్‌గా పని చేసినప్పుడు, బ్యాంకు ఎంప్లాయీస్‌కు సంబంధించిన సిఫార్సుని జవహర్‌లాల్ నెహ్రూ గారు ఆమోదించకపోతే, మ్యాండేట్ ఇచ్చారు. పార్లమెంటులోకి పోయి, గవర్నమెంట్ దీన్ని యాక్సెప్ట్ చేయడం లేదని చెబితే, ఆయన లోపలకొచ్చి డిక్లేర్ చేసి బయటకు వచ్చి రాజీనామా చేశాడు. ప్రభుత్వంలోని మినిస్టర్‌గా ధర్మాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వం యొక్క ఒపీనియన్‌ని అక్కడ తెలియపరిచారు గానీ, కార్మిక శాఖా మంత్రిగా నేను వ్యతిరేకిస్తున్నానని చెప్పి, బయటకు వచ్చి రాజీనామా చేశారు. ఆ విలువలు ఇప్పుడు ఎక్కడున్నాయి సార్? కుర్చీలు దొరికితే ఫెవికాల్ పూసుకుంటున్నారు. మళ్లా పీకేస్తారేమోనని ఫెవికాల్ కుర్చీకి పూసుకునే పరిస్థితులున్నాయి. విలువలు తగ్గిపోయాయి. ప్రజాస్వామ్యాన్ని నిర్మించిన, పోరాడినటువంటి, స్వాతంత్ర్య వీరుల స్పూర్తి ఎప్పుడో పోయింది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః ఆ విలువలను ఎవరు పెంచాలి? మనమా, ప్రజలా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః మనమే పెంచాలండీ. మనం పెంచితే, ప్రజలు పెంచుతారు. ప్రజల హక్కులతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పోతే ఎట్లా? నేను ఇక్కడ ఒక్క విషయం చెబుతున్నాను. ఇది out of the way అయినప్పటికీ, సినిమా ఫీల్డ్‌లో ఉన్న వాళ్లందరూ చనిపోతున్నారని, మృత్యుంజయ యాగం చేస్తున్నారు. దానికి ముఖ్యమంత్రులు, మంత్రులందరూ పోయి టెంకాయలు కొడుతున్నారు. ఇంకెక్కడ సైంటిఫిక్ టెంపర్ సార్! మనుష్యులు చనిపోయే దానికి ఏమన్నా ఆరోగ్య సమస్యలున్నాయా, నీళ్ల సమస్యలు న్నాయా, వయోభారమా, మందులు లేకనా, డాక్టర్లు లేకనా అన్నది చూడాలి గానీ, మృత్యుంజయ యాగం చేపడితే మనుష్యులు ఎలా బ్రతుకుతారు? కానీ, ప్రభుత్వం దానికే ముందుకు పోతుంది. ఈ పేపర్ల వాళ్లంతా పూర్తిగా రాస్తారు, టీవీల వాళ్లు లైవ్‌లో కూడా ఇస్తారు. ఇంక సైంటిఫిక్ టెంపర్ ఎక్కడుంది? కష్టజీవి ఎక్కడ? అదే సినిమా పరిశ్రమలో ఇరవై వేల మంది లైట్‌బాయ్స్, అవుట్ డోర్ షూటింగ్‌ల్లో డ్రైవర్లుగా పనిచేసేవారు కనీస వేతనాలు కూడా లేక నెలలో పది రోజులు పని చేసి, మిగతా రోజుల్లో పస్తులుండే వాళ్లున్నారు. వాళ్ల గురించి త్యాగం చేసే వాళ్లు లేరు.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి ః (స్థానిక సంస్థల నియోజక వర్గం – నెల్లూరు) అధ్యక్షా, మన చంద్రన్న గారు..కామ్రేడ్ చెప్పినటువంటి అన్ని విషయాలు వాస్తవం. మా చంద్రశేఖరన్ననే 'చంద్రన్నా' అని ముద్దుగా పిలుచుకుంటాము. కాబట్టి, ఆయన చెప్పిన దాంట్లో వాస్తవాలు న్నాయి. కానీ, దాన్ని నియంత్రించే దానికి ఏం చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వానికి సలహాలి వ్వాలి. నేను చెప్పేది ఒక్కటే. నియంత్రణ చేసేందుకు రోజు వారీ వేతనం ఎంతివ్వాలి, నెల వారీ వేతనం ఎంతివ్వాలనేది ఆల్‌రెడీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు గానీ, లేబర్ మినిస్ట్రీ గానీ నిర్ణయించడం జరిగింది. దాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారా, లేదా అన్నదే మన గవర్నమెంట్ చూడాలి. అందుకు గాను, మొట్టమొదట రైతు కూలీల్లో అవేర్‌నెస్ తీసుకురావాలి. మనం తీసుకున్నటువంటి కూలీకి సంతకం పెడుతున్నామా, లేక తెల్ల ఓచరు ఇస్తే మనం సంతకం పెడుతున్నామా అన్నది వాళ్లకి తెలియజేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది, ఎన్‌జీఓల మీద ఉంది. వీళ్లంతా కలిసి పనిచేస్తే, తప్పు జరగకుండా ఉండేందుకు వీలుంది.

ఇంకొకటేమంటే, ఈవేళ ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే బ్లాక్‌మనీ రాజ్యమేలుతోంది కాబట్టి. వీటన్నింటినీ నియంత్రణ చేసి, ఇవాళ నేను నా డ్రైవరుకు జీతమిచ్చినా సరే, లేదా నా ఇంట్లో పనిచేస్తున్న సర్వెంట్‌కు జీతమిచ్చినా సరే, ఒక చాకలికి నా బట్టలకు ఇస్త్రీకి డబ్బులిచ్చినా సరే, ప్రతి ఒక్క దాంట్లో కరెన్సీని బ్యాన్ చేసి, ఇ–ట్రాన్స్‌ఫర్ పద్ధతిని పట్టుకువచ్చినట్లయితే, ప్రతి పేదవాడికి గానీ, ప్రభుత్వ ఖజానాకు గానీ స్వచ్ఛ న్యాయం జరుగుతుందనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. పి.జె. చంద్రశేఖర్‌రావుగారి ఆవేదనను నేను అర్థం చేసుకుంటున్నాను. నిరక్షరాస్యత వల్ల ఇవాళ అంతా అరణ్య రోదనగా పేదలు మోసపోతున్నారు. ఇవాళ మా చంద్రన్న గారిని నేను కోరేది ఒక్కటే – ఎక్కడైనా చదువు కోని పిల్లలు ఉంటే, వారిని చదివించేందుకు ప్రయత్నం చేసి, అంబేద్కర్ గారి ఆశయాలను

కొనసాగించి, సమానత్వాన్ని కాపాడాలంటే, అందరూ చదువుకునే విధంగా చూడాలని, బ్లాక్ మార్కెట్‌ని పక్కనపెట్టి అన్నింటినీ ఇ-ట్రాన్స్‌ఫర్ పద్దతిలో చేయాలి.

ఎందుకంటే, కూలీలకు ఎంత డబ్బులిచ్చారనేది ఆ కాగితం వల్ల తెలుస్తుంది. నిజంగా రూ.250 ఇవ్వాల్సిన కూలీని ధనికుడు దోచుకుని, కేవలం వంద రూపాయలే ఇచ్చాడా, యాభై రూపాయలే ఇచ్చాడా అన్నది బయట పెట్టేందుకు వీలు కలుగుతుంది. ఇలాంటి నియంత్రణలు లేనంతవరకు పేదవాడు మోసపోతూనే ఉంటాడు. నిరక్షరాస్యతతో మోసపోతుంటాడు. కాబట్టి, దయచేసి, అందర్నీ చదివించే కార్యక్రమంలో ముందుకు తీసుకువెళ్లడం, అందరిలో అవేర్‌నెస్ తీసుకు వచ్చేందుకు మనమందరం కృషి చేయాలని, నల్ల ధనాన్ని అరికట్టి, ఇ-ట్రాన్స్‌ఫర్ పద్ధతిని ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఇప్పుడు అందరికీ భారత ప్రభుత్వం బ్యాంకు అక్కౌంట్లు ఓపెన్ చేస్తోంది. దాంట్లో భాగంగా ప్రతి రూపాయిని మన అక్కౌంట్ ద్వారా తీసుకువెళ్లినప్పుడే, దీన్ని నియంత్రించడానికి అవకాశముంటుందని, పేదలకు న్యాయం జరుగుతుందని మీ ద్వారా మా చంద్రన్న గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ వాకాటి నారాయణ రెడ్డి గారు ఈ ఎకానమీ గురించి, బ్లాక్ మనీ గురించి చెబుతూ, వాటిని కార్మికులకుండే సమస్యలకి ముడిపెట్టడం జరిగింది. అది బోడిగుండుకు, మోకాలుకు ముడివేసిన చందంగా ఉంది. మన ఆర్థిక వ్యవస్థ, ముఖ్యంగా కూలీలకు సంబంధించి చెప్పిన దాంట్లో మా చిన్న తనంలో నేను బెల్లం, శెనగలు కొనుక్కోవాలంటే పెద్దవాళ్లు డబ్బులు ఇచ్చేవాళ్లు కాదు. వరిగలో, జొన్నలో ఇంట్లో ఉంటే, వాటిని అరసోలో, గిద్దడో కొట్లలో ఇస్తే, బెల్లం, శెనగపప్పు ఇచ్చేవాళ్లు. దాన్ని బార్టర్ సిస్టం అంటారు. అప్పుడు మేం బెల్లం, శెనగలు తీసుకునేటప్పుడు ఈ బార్టర్, గీర్టర్ మాకు తెలియదు. కేవలం శెనగలు, బెల్లం తీసుకోవడమే తెలుసు. అయితే, ఇప్పుడు ఆయన చెప్పిన మేరకు కూలీలకు నేరుగా డబ్బులివ్వకుండా ఈ-గవర్నెన్స్‌లోకి తీసుకువెళ్లి, ఈ- కామర్స్‌లోకి, ఈ-ట్రాన్స్‌ఫర్‌లోకి తీసుకుపోయి చేయాల్సిన పని లేదు.

మిస్టర్ ఛైర్మన్ : వారు చెప్పిందేమంటే, అడల్ట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కొంత నిరక్షరాస్యత తగ్గించాలి. ఆయన వరకు ఆయన చెప్పేదేమంటే - నువ్వు లక్ష్మీ పుత్రుడివా, సరస్వతీ పుత్రుడివా అనంటే, నేను సరస్వతీ పుత్రుడిని లైక్ చేస్తాను, లక్ష్మీ పుత్రుడిని కానని వారు చెబుతున్నారు. కాబట్టి, అందరూ మొదట సరస్వతీ పుత్రులు కావాలి, ఆ తరువాతే లక్ష్మీ పుత్రులు కావాలి. అంతేనా అండీ?

శ్రీవాకాటి నారాయణ రెడ్డి : అధ్యక్షా, లక్ష్మీ పుత్రుడు ఎప్పుడూ సరస్వతీ పుత్రుడు కాలేడు. కానీ, సరస్వతీ పుత్రుడు ఎప్పటికైనా లక్ష్మీ పుత్రుడు కాగల శక్తి ఉంటుంది. నేను చంద్రశేఖర్ రావు గారికి చెప్పేది ఒక్కటే. నేను ఆర్థిక శాఖతో లింకు ఎందుకు పెట్టానంటే, మోస పోయిన కార్మికుడు ఈ యజమాని నన్ను మోసం చేశాడని చెప్పేదానికి ఒక ధృవపత్రం కావాలి. ఆ ధృవపత్రం ఎక్కడ నుండి వస్తుంది? ఆర్థిక విధానాల్లో పెనుమార్పులు తీసుకువచ్చి, ఈ ఇచ్చే రూపాయని డైరెక్టుగా రూపాయలుగా కాకుండా, ఈ-ట్రాన్స్‌ఫర్ విధానంలో చేరేలా చూస్తే, కరెక్టుగా కష్టపడిన వాడికి ఎంత చేరిందనేది తెలిసే దానికి వీలౌతుందని చెబుతున్నాను.

మ. 1.20

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, వారి రంగానికి సంబంధించి వారికున్న అనుభవం ప్రకారం వారి స్పెక్ట్రమ్ నుండి ఆ అభిప్రాయం రావడం సరైనదే. అధ్యక్షా, కర్నూలు జిల్లాలో ఉన్న పేపర్ మిల్స్ గురించి తమకు కూడా తెలుసు. మూస్తున్నారు, తెరుస్తున్నారు, ఆ విషయం నేను ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో వచ్చినప్పటి నుండి చూస్తున్నాను. ఇప్పటికీ అలాగే ఉంది. పరిష్కారం చేయాలనే ఉద్దేశం ఎవరికీ లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః ఇంతకుముందు పెద్దలు చాలామంది అటెమ్ప్ట్ చేశారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః చాలామంది అటెమ్ప్ట్ చేశారు. శ్రీ ఎన్.టి. రామారావు గారు కూడా అటెమ్ప్ట్ చేశారు. ఈ దేశంలో ఉన్నటువంటి పెట్టుబడిదారీ వర్గం అంతర్జాతీయ పెట్టుబడిదారీ వర్గంతోటి సంబంధాలు పెట్టుకుని ఈ దేశంలో ఉన్న రాజకీయాన్ని, ప్రజాస్వామ్యాన్ని తన ఇష్టానుసారంగా నడిపిస్తున్నదనడంలో ఎటువంటి సందేహం లేదు. విశాఖపట్టణం, విజయనగరం ప్రాంతంలో చిట్టివలస ప్రాంతంలో జరిగినటువంటి సంఘటన ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి ప్రారంభదశవంటిది. అది బంద్ అయిపోయి ఎన్ని సంవత్సరాలైంది. వాళ్లు ఎంత నాటకమాడుతున్నారు. నిన్నగాక మొన్న అరబిందో ఫార్మా పరిస్థితి కూడా అంతే.

మిస్టర్ ఛైర్మన్ ః సిక్ ఇండస్ట్రీలు కూడా ఉన్నాయి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః వాళ్లు కావాలనుకుంటే సిక్ చేయిస్తారు సార్. ఇండస్ట్రీ సిక్ అయినందువల్ల లాభాలు వస్తే యాజమాన్యాలు సిక్ చేసేస్తారు. లాభం సంపాదించడమనేది పెట్టుబడిదారు యొక్క ప్రథమ సిద్ధాంతం. రాజకీయ నాయకుడికి అధికారం రావడం ఎంత ప్రథమ సిద్ధాంతమో, పెట్టుబడిదారునికి తను చేసే ఏ పనిలోనుండైనా సరే లాభం తెచ్చుకోవడం కూడా అంతే. అంటే, లాభం రావడానికి ఏ పనైనా చేయడానికి సిద్ధపడే వ్యవస్థే పెట్టుబడిదారీ వ్యవస్థ. అటువంటి వ్యవస్థలో మనం ఉన్నాము. కంపెనీలను మూసేసినందువల్ల లాభం వస్తుందనుకుంటే, కంపెనీలను మూసేస్తారు. కంపెనీలు నడిపినందువల్ల లాభం వస్తుందనుకుంటే కంపెనీలను నడుపుతారు. ఈ క్రమంలో కంపెనీలను మూసేయడానికి ప్రభుత్వం సహకరిస్తుంది. కంపెనీలు నడవడానికి అవసరమనుకుంటే అందుకు కూడా ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి. ఈ మొత్తంగా చూస్తే, ఇందులో బలవుతున్నవాళ్లు, పట్టించుకోనివాళ్లు ఎవరయ్యా అంటే నోరులేని మూగజీవాల మాదిరిగా ఉన్నవాళ్లు కార్మికులేనని వేరే చెప్పనక్కరలేదు. అయితే, ఎల్లకాలం ఇదే విధంగా కొనసాగదని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వారిని వీరిని మెప్పించి చేసి, ఎన్నికలలో కింద మీద పెట్టి అధికారంలో కొనసాగగలుగుతామని అనుకుంటే ఆ రోజులు త్వరలోనే మారిపోతాయని నేను మనవి చేస్తున్నాను. అరబిందో ఫార్మాది చాలా చిన్న సమస్య. హుద్‌హుద్ తుఫానులో కార్మికులు ఆ కంపెనీని కాపాడుకోవడానికి ఫస్ట్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్, థర్డ్ షిఫ్ట్ కూడా లోపలే ఉండిపోయారు. బయటవారు లోపలికి వెళ్లడానికి వీలు లేకపోయింది. ఆ చుట్టుపక్కల ఉన్న కంపెనీలన్నీ కూడా ఆ మూడు రోజులకు కార్మికులకు వేతనాలు చెల్లిస్తే, ఈ కంపెనీ మాత్రం బయట ఉన్న వాళ్లకు జీతాలు ఇవ్వమని చెప్పారు. జీతాలు ఇవ్వకపోతే వారి పరిస్థితి ఏమిటి? ఇది చాలా సింపుల్ మాటర్. కానీ, దానికి నాయకత్వం వహించినవారికి టెర్మినేషన్ ఇచ్చారు, మూడు నెలలు సమ్మె

జరిగింది. అన్ని కార్మిక సంఘాలు అందులో ఇన్‌వాల్వ్ అయ్యాయి. ముఖ్యమంత్రిగారికి మెమొరాండం ఇచ్చాము. కార్మికశాఖా మంత్రిగారితో మాట్లాడాము. సమావేశానికి పిలిస్తే, నమ్ముతారో నమ్మరో గానీ, కార్మిక శాఖా మంత్రి గారు చొరవ తీసుకుని సమావేశం ఏర్పాటు చేసినా గానీ, యాజమాన్యం తిరస్కరించింది. అయితే, కార్మిక శాఖ ఉన్నందుకు ఏదైనా పనిచేసినట్లు కనబడాలి కాబట్టి సమావేశం పెడితే, వీళ్లు సమావేశాలకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారు. ఫైనల్‌గా కార్మికులు సరెండర్ కావలసిన పరిస్థితి వచ్చింది. This surrender will cost heavy penalty on the Government. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పెట్టుబడిదారీ వర్గం గౌరవ ముఖ్యమంత్రిగారి మీద వత్తిడి తీసుకువస్తున్నారు. మీరు ట్రేడ్ యూనియన్లను ఎంకరేజ్ చేసినట్లయితే, కార్మికులను ఎంకరేజ్ చేసినట్లయితే మన రాష్ట్రానికి పెట్టుబడులు రావు, పరిశ్రమలు రావు అని పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నది. ఆ బెదిరింపులకు గౌరవ ముఖ్యమంత్రిగారు తలొగ్గుతున్నట్లుగా కనబడుతున్నది. కార్మికులతో చర్చించడానికి కూడా వారు సిద్ధపడడం లేదు. కార్మిక సంఘాలతో మాట్లాడడానికి కూడా వారు సిద్ధపడడం లేదు. ప్రతిదానికి రాజకీయం ఉందని ఫీలవుతున్నారు. ఈ రకమైన వైఖరి ఈ ప్రభుత్వానికి మంచిది కాదు. మాతోటి మాట్లాడకపోతే మాకేం కొంపలు మునిగిపోయిందేమీ లేదు. కానీ, కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదు. ప్రపంచ చరిత్ర చూస్తే మనకు అవగతమవుతుంది. నిన్న గ్రీస్‌లో ఏమయిందో తెలుసు. మొత్తం యూరోపియన్ ఎకానమీ యూనియన్స్‌లో ఉన్నటువంటి దేశాల పరిస్థితి ఏమిటి? ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు అయినటువంటి బ్రిటన్‌లో రేపు జరగబోయే ఎన్నికల్లో ఏం జరగబోతోందో తెలుసుకోండి. రాజకీయమంటే ఏదో కేవలం అధికారంలో కూర్చోవడం, కూర్చోకపోవడం ఎవరికెన్ని సీట్లు ఉన్నాయో కాదు. సివిల్ సొసైటీలో, వస్తు సంపదను సృష్టిస్తున్నటువంటి కార్మికులు ఏ విధంగా బ్రతుకుతున్నారు, వారికి వేతనాలు ఏ విధంగా ఉన్నాయి, రూల్ ఆఫ్ లా ఏ విధంగా ఉన్నది అనేదానిపై ఏమైనా ఆలోచించరా? మొన్ననే మనం హైదరాబాదులో జరిగిన సంఘటనలు చూశాము. మేమంత గొడవ చేసిన తరువాత చివరికి ముఖ్యమంత్రిగారు మాట్లాడతామన్నారు. వాళ్లు ఎంత అల్పసంతోషులంటే ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు అని చెప్పేసరికి సి.ఎమ్. జిందాబాద్ అని అన్నారు. వాళ్లు జైల్లో ఉన్నారు కదా అని ఫలక్‌నుమా, బొల్లారం, నారాయణగూడ, గాంధీనగర్ పోలీసు స్టేషన్లకు తిరిగి వాళ్లకు దెబ్బలు తగిలాయి కదా అని పరామర్శించడానికి వెడితే ముఖ్యమంత్రిగారు పిలిచారని వాళ్లకు తెలిసింది. అధ్యక్షా, మీరు ఆశ్చర్యపోతారు నేను ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్లో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు గారు పిలిచారనగానే, చంద్రబాబునాయుడు గారూ జిందాబాద్ అని అంటున్నారు. కొట్టారు, తిట్టారు, పోలీస్ స్టేషన్లో వేశారు అంతా అయిపోయాక డా. ఎమ్.గేయానంద్ ఫోన్ చేసి సి.ఎమ్. పిలిచారు అని చెబితే నేను అదే విషయాన్ని అక్కడున్నవాళ్లకు చెబితే సి.ఎమ్.జిందాబాద్ అన్నారు. మంచిదే. ఎవరికీ వ్యక్తిగతంగా ఏమీ లేదు. నేను ఇక్కడ చెప్పదల్చుకున్నది ఒక్కటే, మా వాళ్లు అల్ప సంతోషులు. కష్ట జీవులు. వాళ్లు రాజకీయాలు కోరుకోరు. వాళ్లు రాజకీయాలలోకి వెళ్లరు. తక్షణ సమస్య అయినటువంటి ఆకలి, దారిద్ర్యం, బాధ మా పాట్లు ఎవరైనా చూస్తున్నారా లేదా అనే తృప్తి గల వాళ్లు కార్మికులు. వారి భావాలు ఎంత విలువైనవో ప్రభుత్వం గమనించాలని నేను మనవి చేస్తున్నాను. దీనిని threadbareగా చర్చించాలి. మంత్రిగారిని కూడా సభకు రమ్మని చెప్పండి సార్. ఎన్ని లేబర్ కోర్టులు ఉన్నాయి, ఎంతమంది జడ్జిలు ఉన్నారు? కోర్టుకు పోతే జడ్జి ఉండరు. సంవత్సరాలు గడిచిపోతాయి. లేబర్ కోర్టులు ఉంటాయి, కానీ జడ్జిలు ఉండరు. సరైన మెకానిజమ్ ఉండదు. బాల కార్మికుల దగ్గర నుండి మొత్తం బాధ్యతలు పెడతారు. కొత్త అపాయింట్‌మెంట్స్ లేవు.

అన్ని పోస్టులు ఔట్ సోర్సింగ్‌తో నింపుతున్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఏం చేస్తారు? ఈ చర్చను సోమవారం నాటికి కొనసాగించమని నేను మనవి చేస్తున్నాను. కార్మికశాఖా మంత్రిగారిని పిలిస్తే, point to point and issue to issue వివరంగా చర్చించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

MR. CHAIRMAN : Now, the House is adjourned to meet again on Monday, the 23rd March, 2015 at 10.00 a.m.

(Then, the House adjourned at 1.29 p.m.)

* * *